# ఈనాడు

## జోగులాంబ గద్వాల

ఆదివారం 20 ఆగస్టు 2017 — 16 పేజీలు


# మళ్లీ కల్తీకల్లు నురగలు



ధరూరుకు సమీపంలో ఓ పొలం వద్ద తయారు చేస్తున్న కల్తీకల్లు

**క**ర్ణాటక సరిహద్దులోని గ్రామాలు గద్వాల, అలంపూరు నియోజకవర్గాల్లో వంద వరకు ఉంటాయి. ఈ గ్రామాల్లో వృత్తి ముసుగులో కొందరు వ్యక్తులు ఇతర ప్రాంతాల నుంచి సీహెచ్‌ను తీసుకొచ్చి కల్లులో కలిపి విక్రయాలు సాగిస్తున్నారు. వీరిపై దాడుల కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు వచ్చిన సమయంలో ఆబ్కారీ అధికారులే సమాచారమిచ్చి ధందా మూయించారు. ఇపుడు పరిస్థితులు మూములుగా మారగానే మళ్లీ సీహెచ్ కలిపిన కల్లు విక్రయాలు మొదలు పెట్టారు.

- విధుల్లో చేరని ఆబ్కారీ ఉన్నతాధికారులు
- ఇదే అదనుగా పడగ విప్పిన మాఫియా

న్యూస్‌టుడే, ధరూర్

**జో**గులాంబ గద్వాల జిల్లాలో గ్రామ గ్రామాన కల్లు వ్యాపారమన్నది సర్వసాధారణమే అయినా చాలా గ్రామాల్లో స్వచ్ఛమైన సరకు కల్లు ప్రియులకు దొరకదు. కారణం.. స్వచ్ఛమైన కల్లుకు అవసరమయ్యే ఈతచెట్లు ఈ ప్రాంతంలో లేవు. కాబట్టి, ఇక్కడ దొరికేదంతా మత్తు మందు కలిపిన కల్లే. దీనిపై గత ఏప్రిల్‌లో దృష్టి ..మిగతా 3లో

## అన్నమయ్యకు నృత్యార్చన



గద్వాల బాలభవన్‌లో శ్రీ అన్నమయ్య సంకీర్తన మహాయజ్ఞ కార్యక్రమం రెండోరోజు చిన్నారుల నృత్య ప్రదర్శన

– న్యూస్‌టుడే, గద్వాల

## పేరులో ఆదర్శం... సమస్యలకు నిదర్శనం

6లో..

## సృజనకు ప్రేరణ



8,9లో..

# EENADU CLASSIFIEDS




## POULTRY

**నిన్నటిరోజు NECC,** హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 355/- చిల్లర ధర రూ॥ 4.15 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

**Poultry కోళ్ళలో** వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

**గొర్రెపొటేళ్ళు అమ్మబడును,** మ.నగర్ జిల్లాలో 20 కిలోల గొర్రెపొటేళ్ళు అమ్మకానికి కలవు, సరసమైన ధరకే ఆర్యోగ్యకరమైన గొర్రెపొటెళ్ళు అమ్మబడును, వెంకట్ 9573784231, 7799591100.

## MUSHROOMS

**ఫ్రెష్ పుట్టగొడుగుల** డీలర్‌షిప్. మష్రూమ్స్ పెంపకం ద్వారా రోజూ ఇంట్లో పనిచేస్తూ 10 వేలు ఆపై ఆదాయం. శిక్షణ ఇచ్చి మష్రూమ్స్ కొంటాం. విత్తనాలు లభించును. ✆ 9966158007.




## VEHICLES FOR SALE

**Green Honda** Offering Exchange Cars for Sale @ Reasonable Price, Tata Indica Vista-2009 Model, and Honda Demo Cars available for Sale. For More Details Contact: 9100034092

**Value Cars:** All types of cars Buying, Selling and Exchange park & Sale also available Srinivasa colony, Mahabubnagar Cont: 9985327274, 9440415599.

**New Bharath** Auto (V) Disply. Fortuner 10,11,13, Innova 06,09,14,15,Safari 12, XUV500 12, Dzire 12, 13,14,15,16 Swift 06,12,13 Verna SX 10,11 , Bolero 10,11 I20 11, Skoda 08, Wagnor 12, Vista 09,11,12,12, Alto LXI 09,10,14 Logan 11, Zen Estilo05,12, Qualis 02,04 Omni 01,11, Indigo 06,09 Xylo 10, Manza 10, Indica 11, Matiz 2000, Martuti 800 85,08,09. Gypsy 1987. Drive your Dream car, All types of cars buying or Park & Selling facility Available. Asif 9885736990, 08542-271990. Web www.newbharatautoconsultant.com




**SBI Fastag** No Waiting at tollgates cashless payment Save Full &time SMS Alerts GFT 7.5% Cash back now SBI Fastag Service available in our MBNR ✆ 8886481808, 8121851429.

## WANTED DEALERS/AGENTS

**తక్కువ పెట్టుబడితో** టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

## BUSINESS OFFER

**Setup your** Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

**Learn & Earn** in Commodity, Stocks, Forx Trading with Low Brokerage Charges with Free online Technical Analysis Training. Ph: 97038 88872, www.mydemat.com

**Do You** want Partnership this year in required School from Nursary to X. Which has goodwill in Hyd? Or you want to start a School from Nursary to X. We want Good Partners ✆ 9247805507.

**Goodnews For** Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

**కంచి, ఆరణి,** ఉప్పాడ, ఇక్కత్, గద్వాల్, కలకత్తా వర్క్స్, నైటిస్, పెట్టికోట్స్, లెగ్గిన్స్, చున్నీస్, రేమండ్స్, లెనిన్స్, e.t.c. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు. మహంకాళి టెంపుల్ Sec-Bad. ✆ 8498900930

**రూ 25,000** పెట్టుబడితో మంచి సంపాదన గల ప్ర॥ కొరియర్ కంపెనీని మీఏరియాలో నడుపుటకు ఫ్రాంఛైజీకి ఆహ్వానం. HYD ✆ 7416910457, www.kitecouriers.in

**మీ ఇంట్లోనే** ఉంటూ రో॥ 1000/- to 1500/- సెటప్, ఎల్.ఈ.డి, మొబైల్ బాడి, పేపర్‌ప్లేట్స్, క్యాండిల్, వివరాల కొరకు మీ పేరు, అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్ ప్రైజర్స్. 8510998157/ 315

**"లాభదాయక పరిశ్రమలు"** అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908043424

## WANTED

**మనం నిత్యం** వాడే నిత్యవసర వస్తువులు మనం కోరుకున్న బ్రాండ్స్‌నే మార్కెటింగ్ చేస్తూ ఆదాయం కల్పిస్తున్న ఏకైక కంపెని సూపర్ మార్కెట్స్, గృహిణిలు, చిరువ్యాపారులు నిరుద్యోగులు MLM లిడర్స్ సంప్ర: 7013931125, 9908194901.




**Inter/ Degree** one Sitting Direct 10th B.A, B.Com, M.A, M.Com, B.Tech, M.Tech, MBA, MCA, B.Sc, M.Sc, BBA, BCA, B.Ed, M.Ed, PHD. Contact: 9966028640.

**2017-2018 D.Ed,** B.Ed HPT మేనేజ్‌మెంట్ సీట్లు కలవు, నవభారత్ D.Ed& B.Ed కళాశాల కర్నూలు, కరస్పాంటెంట్ Cell: 8885505185, ప్రిన్సిపాల్ 9642657140

## COACHING CENTRES

**స్పెషల్ కోచింగ్** For ఆర్మీర్యాలీ. @ శ్రీ సాయి డిఫెన్స్ అకాడమీ లంగర్‌హౌస్ హైద్రాబాద్ Ex: ఆర్మీ వారిచే అత్యుత్తమ ట్రైనింగ్ (షార్ట్‌టైమ్) ✆ 9704878897/ 9704883837

**25 సం॥** అనుభవం గల అధ్యాపకులచే నవోదయ/ సైనిక్ స్కూల్/ గురుకుల కోచింగ్. వివేకానంద స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, అలంపూర్ x రోడ్స్, 96037 35935, 98855 77742.




## ASTROLOGY

**కొత్తఇంటి ప్లానులు** + స్టీల్‌డిజైన్+ ఎలివేషన్ 100% వాస్తు రెస్పాన్సిబిలిటీ నాది అని వ్రాసిస్తున్న ఏకైక ప్లానర్- ప్రకాష్ గౌరు తిరుపతి రెడ్డి గారి శిష్యుడు ✆ 7702013145

**ఉచితం లక్కీస్టోన్** - పేరులో స్పెల్లింగ్ కరెక్షన్, సరిచేసిన పేరు DTP ప్రింట్, 19 అదృష్టఅంశాలతో సక్సెస్ సాధించగలరు. ఫీజు: 500. పోస్ట్‌మ్యాన్‌కు చెల్లించి తీసుకోండి. ✆ 9700938014.

## NUMEROLOGY

**న్యూమరాలజీ నేర్పబడును** పేరు కరెక్షన్ చేయబడును. వాస్తు చూడబడును/ నేర్పబడును. సంప్రదించండి: కె.శ్రీనివాస్ రెడ్డి ✆ 8309096407/ 7702340130




## HOUSE FOR SALE

**Nadargul Beside** MVSR Engineering College, Gated Community, 2BHK Dlx Indp Houses @ TCS-Adibatla. Ph: 9010802727

**జోగుళాంబ గద్వాల** జిల్లాలోని కలెక్టరేట్ ఆఫీస్ ఎదురుగా న్యూహౌసింగ్ బోర్డుకాలనీ గద్వాలలో ఉన్న 2BHK (MIG 2/171) గల ఇల్లు అమ్మకమునకు కలదు, Cell: 9440092223, 9121680298.

**మ.నగర్ పద్మావతి** కాలనీ క్రిష్ణటెంపుల్ బ్యాక్ సైడ్‌గల భారత్ గ్యాస్ గోడన్ అపోసిట్ కొత్త ఇల్లు అమ్మబడును, కావలసిన వారు సంప్ర: 9849311809, 8886014839.

**Good news** for Retired People. మొదటిసారిగా బెంగుళూరు హైవే నందు కొత్తూరుకి దగ్గరలో ఇండిపెండెంట్ రిటైర్‌మెంట్ హోమ్స్ 200 sq yds లో 600 చ.అ. బిల్డింగ్ ఫర్నిచర్‌తో కలిపి కేవలం 13,50,000/- మాత్రమే Special Discount for Groups for 100 Customers upto 31st Aug-17. సంప్రదించండి ✆ 84648 50159.

## PLOT FOR SALE

**Open Plots** for sale at Annaram gate shadnagar Offer Price 3000 per sqyd DTCP Layout, Gated Community, BT Roads, Park ✆ 9289569289.

**Adhibatla, Tukkuguda,** Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

**DTCP Approved** Plots for Sale on Bangalore Highway Facing @ Jadcharla Contact: 7207204444/ 9848911484

**Plot for** Sale in Nagarkarnul 1200 Sqyds and 200 Sqyds Cont: 9676229222

**222 Sq** యార్డ్స్ సరస్వతమ్మ లేఔట్ (వెంకటేశ్వర కాలనీ) Jadcherla కల్వకుర్తి రోడ్ 4th బిట్ అమ్మకానికి కలదు. 9703613300.

**నాగర్‌కర్నూల్ జిల్లా** యందు Open Plots, Lands మరియు ఇండ్లు కొనబడును & అమ్మబడును. 8790804284/ 9908511353

**హైద్రాబాద్, హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట,** తారమతిపేట, కుంట్లూరు, అబ్దుల్లాపూర్ బాటసింగారం కోహెడల్లో ప్లాట్లు కొనబడును. ✆ 9110731866/ 9959418021/ 9700663584

**నాగర్‌కర్నూల్ పట్టణం** నందు బస్టాండ్‌కు దగ్గరలో రామ్‌నగర్ కాలనీ నందు 200 చ.గ. తూర్పు, దక్షిణము రోడ్డుగల ప్లాటు అమ్మబడును, సంప్ర: 8522932570, 9492766566.

**గద్వాల జిల్లా** శాంతినగర్ మండల కేంద్రంలో పాత బస్టాండ్ దగ్గర (నడిబొడ్డున) రాయ్‌చూర్ మేన్ రోడ్ ఫేసింగ్ షాపింగ్ కాంప్లెక్స్‌కు అనువైన 20 సెంట్ల ఖాళీ స్థలం అమ్మబడును. సంప్ర: సెల్: 99480 32050, 82475 08392.

**హైద్రాబాద్‌లో కోహెడ,** తొర్రూర్, సాగర్ పంపు, బాటసింగారం, మజీద్‌పూర్, గుంతపల్లి, మల్కాపూర్, తూప్రాన్‌పేట్, జనహర్షలో ప్లాట్లు కొనబడును. ✆ 9848797945/ 9393523941

**యం.నగర్ టౌన్** క్రిష్టియన్‌పల్లి ఈనాడు ఆఫీస్ ప్రక్కన 200గ॥ల తూర్పుప్లాటు అమ్మబడును. LRS కలదు. రోడ్డుకు అతి దగ్గర ఉన్నది. ✆ 9885152054.

**మహబూబ్‌నగర్ తిరుమల** హిల్స్ నందు 50'x40' ప్లాటు West face 60' రోడ్‌కు కలదు, ఆసక్తి గలవారు సంప్ర: 7093086257.

**నాగర్‌కర్నూల్‌లో నల్లవెళ్ళి** రోడ్‌కు దగ్గర డబుల్ బెడ్‌రూం ఇల్లు& ఉయ్యాలవాడ దగ్గర బాలాజీ హైటెక్ సిటినందు 180 గజాల ప్లాట్ (ఉత్తరం, పడమర రోడ్) అమ్మబడును, Cont: 9848331183.

## PLOT FOR SALE

**ఆత్మకూర్ మండల్ & విలేజ్ సరస్వతినగర్ టౌన్ షిప్, రాఘవేంద్ర రైస్‌మిల్ దగ్గర & భార్గవినగర్ ప్రక్కన, రామన్‌పాడు రోడ్ DTCP Approved Lay Out లో B.T. Roads & Street lights గల150 గజాలు 2.25 Laks నుండి ప్లాట్లు అమ్మబడును. Off:Cell:7330888320, గోపాల్ యాదవ్ 9248517775**

## LEASE/RENT



**Commercial Space available at Prime Location beside, Jadcherla New Busstand MBNR Road Facing Suitable For Banks Offices 2,4 Wheeler Showroom Cont: 9052046666**

## WANTED

**భూమి కొనబడును.** తెలంగాణ జిల్లాలలో 50 నుండి 60 ఎకరములు రిజర్వ్ ఫారెస్ట్‌కు ప్రక్కన ఉన్న వ్యవసాయ భూమి కావలెను. సంప్ర॥ 9390801237/ 9133897766




**మ.నగర్ టీచర్స్** కాలనీ రామాలయం దగ్గర ఇ.నెం 8-1-31/2 ఫ్యామిలికి అన్ని సౌకర్యాలు గల ఇల్లు కిరాయికి ఇవ్వబడును, సెల్: 9704209445, 9951892659.

**MBNR నందు** పద్మావతి కాలనీ మెయిన్ రోడ్డుకు విజయదుర్గ స్టీలు అండ్ సిమెంట్ షాపు ప్రక్కనే షాపు కిరాయికి కలదు, 9491629263, 9440356228.




**మెడికల్ షాప్** మరియు క్లినిక్ ఫర్నిచర్‌తో సహా శాశాబ్‌గుట్ట Xరోడ్స్ మ.నగర్‌లో అమ్మకానికి కలదు. కావలసినవారు సంప్రదించండి. ✆ 7799275858.




**Wanted Office** Assistant for a Reputed School Qualification: Inter/ Degree, Computer Knowledge Required, At: Musapet Mandal, Mahaboobnagar District. PH: 9866268612, email: srinivasapolymers27@gmail.com

**హైద్రాబాద్ వృద్ధాశ్రమంలో** 24 గం॥ పనిచేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, కావలెను. భోజన వసతితోపాటు 8-9 వేల జీతం ESI, PF సౌకర్యం కలదు. 8143071029/ 9603571029

**భవాని బ్యూటి** సెంటర్ నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ వెంటనే కావలెను, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును, ఆకర్షణీయమైన జీతం సంప్ర: న్యూటౌన్ మ.నగర్ Cell: 9440256035.

**ప్రముఖ రియల్‌ఎస్టేట్** కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్+ టీం లీడర్స్ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు కావలెను. సాలరీ+ఇన్సెంటివ్స్. (LIC రిటైర్డ్). ✆ 8099466994.

**Electronics & Computers** Lab Assistant Required with B.Sc ( Electronics) and good English Cont: 9704065182.

**Wanted Lady** Doctors MBBS (or) BAMS, BHMS Doctors for Running Nursing home in Kalwakurthy cont: 9640802224.

**హైదరాబాద్‌లోని ఇళ్లల్లో** 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

**MBNR ఆటోమెటిక్** కార్‌వాష్ నందు Clean & Neat శుభ సందర్భంగా 250/- రూ॥లకే కార్ వాష్ చేయబడును. ✆ 8639912267, 9440895433.

**Teachers to** teach 6th Class to 10th Class E/M All Subjects Cont: Prathibha School, Rajapur. Cell: 9912624424.

**తోటపనివారు కావలెను.** తెలంగాణ తోటలో ఉండి వ్యవసాయ పని చేయుటకు. ఫోన్: 9908003300 jobapphyd@gmail.com

**Required urgently** Computer Faculty-2, Receptionist-1 for a Reputed Educational Society Qly: Degree Pass/Fail Cont: 9912136638, 9441102602.

**సుసృత హాస్పిటల్** నందు పనిచేయుటకు సిస్టర్స్ కావలెను, న్యూటౌన్, మహబూబ్‌నగర్ Cell: 9703799991, 8885221877.

**Wanted teachers** to teach for 1 to 5th Class Eng. Sci & Social Padmalaya School E/M Srinivasa colony Mahabubnagar, 9441725960.

**రాష్ట్రవ్యాప్తంగా GST** ఫ్రాంఛైజీ/ ఉద్యోగ తరహాలో పనిచేయుటకు పురుష అభ్యర్థులు కావలెను. B.Com తో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ఫ్రాంఛైజీ & సాఫ్ట్‌వేర్ ఫ్రీ. ✆ 9866222633

**మెస్‌లో పనిచేయుటకు** అబ్బాయిలు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. హెల్పర్, వెయిటర్, కౌంటర్ దగ్గర చేయుటకు మంచిజీతం+ వసతి. ✆ 7093597107

**ప్రముఖ Ltd.** కం॥లో పనిచేయుటకు IT అల్‌ట్రేడ్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్ కావలెను. రూం + భో. ఫ్రీ. జీ॥ 16 వేలు OTతో ఆపైన. Q: 5th - ఆపైన. సంప్ర॥ 9866192534.

**వికలాంగులకు ట్రైనింగ్** మరియు ఉద్యోగ అవకాశాలు, Qly: Min SSC, Age: 18-35y @ అమీర్‌పేట్ హైద్రాబాద్ cont; ✆ 7331103924/9100385290

**హైద్రాబాద్‌లో నూతనంగా** ప్రారంభంకానున్న రెస్టారెంట్‌కు 10th/ ఇంటర్/ డిగ్రీ చదివిన యువకులు సూపర్‌వైజర్స్‌గా/ స్టాల్‌బాయ్స్‌గా/ స్టీవార్డ్స్‌గా/ పని చేయుటకు కావలెను. వసతి + భోజనం ✆ 9032253733.

**సిమెంట్ స్టీల్** & బిల్డింగ్ మెటీరియల్స్ మార్కెటింగ్ చేయుటకు సూపర్ వైజర్స్ కావలెను, SR ఎంటర్ ప్రైజస్ నాగర్‌కర్నూల్ ✆ 9440210455.

**P.Vikram Advocate** Income tax& GST tax Practitioner ఆఫీసులో పనిచేయుటకు 1)Accounting work & Data Entry Opetator, Ql: B.Com, 2) నిర్మాణ రంగంలో అనుభవం కలవారు కావలెను, Ql: B,Tech Civil, BE Civil MBNR 9866651240, 9949206935, 8328317743.

**Wanted Show Room** Executives and Field Executives for Nagarkarnool, MBNR Star Moters, 9246963401/00

**రెయిన్‌బో హాస్పిటల్** న్యూటౌన్ మ.నగర్ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన MBBS, BAMS (or) BHMS డాక్టర్స్ & GNM/AMN సిస్టర్స్, రిసెప్షనిస్ట్, OT బాయ్స్ ఆయాలు అర్జెంటుగా కావలెను, సెల్: 8008139063, 8519999809.

**MM హాస్పిటల్** న్యూటౌన్ మహబూబ్‌నగర్ నందు పనిచేయుటకు సిస్టర్స్, ఆయాలు కావలెను, సంప్ర: 9440348846, 9959665590.

**Airtel Prepaid** యందు పనిచేయుటకు సంప్రదించగలరు, నెలకు Rs. 8000 to 10,000/- వరకు పొందగలరు, గొప్ప అవకాశం Cell: 8374303834.

**తెలంగాణ రాష్ట్రంలో** వస్తున్న ప్రముఖ జైకిసాన్ న్యూస్ ఛానల్ నందు MBNR NG నియోజక వర్గాల వారిగా రిపోర్టర్స్ కావలెను, 7793909365, 9100555097.

**సోలార్ గవర్నమెంట్** సబ్సిడి స్కీమ్స్‌ను సేల్స్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను, అర్హత డిగ్రి, జీతం 8000/- పెట్రోల్ అలవెన్స్ ఇవ్వబడును, ఆఫీస్ జడ్చర్ల, 9603384888.

## MARKETING / SALES

**Wanted** Marketing Executives for a Reputed Photo, Album Priniting Digital Press, Two Wheeler Must. Nagarkurnool, Wanaparthy Candidates Prefferable 8977077736/ 9100235553.

## FACULTY / TEACHERS

**Wanted teachers** to teach primary Maths Higher English, Maths, Science Academic Incharge Office boys and Ayyos's Cont. 9032723565, 9703212340.

**Wanted Lecturer** to Teach Physics for Junior College @ Shamshabad (Hyderabad) ✆ 9908375566/ 8019571415.

**బ్లూబర్డ్ స్కూల్** టీచర్స్ కాలనీ మహబూబ్‌నగర్ నందు ప్రీ ప్రైమరీ తరగతులకు బోధించుటకు అన్ని సబ్జెక్టులలో టీచర్స్ కావలెను. ఆసక్తి గలవారు సంప్రదించండి. 9491848787, 9440123765.

**To teach** Nur to 10th (E/M) High: English, Maths, Science, Social, Telugu (part/Full) Primary: Eng, EVS, Maths, Clerk cum Computer operator PET-2, Aya-2, MBNR town Cell: 9885750467, 9059809626.

**కంప్యూటర్స్, కామర్స్,** నర్సింగ్ కోర్సులు మ్యాథ్స్, ఫిజికల్ సైన్స్ మరియు బయోలాజికల్ సైన్స్ బోధించుటకు PG అర్హత కలిగిన లెక్చరర్స్ కావలెను, స్థలం శ్రీఇందు వొకేషనల్ జూనియర్ కాలేజ్, జడ్చర్ల, 9866533088, 9490142458.

**Wanted teachers** 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఆంగ్లము బోధించుటకు ఉపాధ్యాయులు కావలెను, ఆయా కూడ కావలెను, Cont: 9440295534, 9705021367, MBNR.

## MEDICAL

**MBBS, DMO's,** RMO's, COS, BAMS, BHMS, Gynecologist, B.Sc Nurse, ANM, GNM, MLT, X-Ray OT. BPT, Hospital Admin, Recp, Accou, Mrk Exe. ✆ 9959494472/ 9399994879




**Goa-14,999. Kerala-19,999.** Dubai-39,999. Ramayan Srilanka-33,999. Thailand-31,999. Singapore-Malaysia-Cruise-72,999. Hyd-Hyd Flights Included. No Hidden charges. Bonton Holidays. ✆ 8919322601, 8886113318.

**2/9 &** 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

**8/9 కావేరి** పుష్కర, కర్ణాటక టూర్ 2/10, 21/10 & 8/11 కాశిలో 9 ని॥ అలహాబాద్ సీతామడి, వింధ్యాచల్, గయా, అయోధ్య, నైమిశరణ్యం 21/10 & 2/11 రామేశ్వరం, కన్యాకుమారి, 20/11 అష్టగణపతులు, అష్టజ్యోతిర్లింగాలు 5 ద్వారకాలు మ॥ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ 21/10 షిరిడి ఎ.సంతోష్:- 9666388301

**ముంబై & గుజరాత్.** 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

**Singapore &** Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

**శ్రీలంక రామాయణ** యాత్ర & శాంకరీదేవితో @ 33,999/- శోభన, ద్వారక, ఉజ్జయిని & ఓంకాళేశ్వరీతో @ 14,999/- కాకాని హాలిడేస్ ప్రై॥ లిమిటెడ్. ✆ 91779 42424.

**COLOUR AD**
5 Lines - Rs. 230/-
Extra Line - Rs. 45/-

**BLACK & WHITE AD**
5 Lines - Rs. 195/-
Extra Line - Rs. 40/-

**CONTACT**
**9652885847**




**నడుంనొప్పి, మెడనొప్పి,** మోకాళ్ళనొప్పి నరాల వ్యాధులకు ఇతర అన్ని రకాల వ్యాధులకు ఖచ్చితమైన చికిత్స శ్రీ సంజీవని ఆయుర్వేదం Opp: ఆంధ్రాబ్యాంక్, పద్మావతి కాలనీ మ.నగర్ సెల్: 9440351293.

## UNANI

**పురుషుల బలహీనతలు** లింగము చిన్నదగుట, వంకరఅగుట, శీఘ్రస్ఖలనం వ్యాధులకు చికిత్స చేయబడును. రహతేసహత్ శఫాఖాన్, భూత్పుర్ రోడ్ మ.నగర్: 9948207009.

## GASTROENTEROLOGY

**డా॥ M.D.జిలాని,** M.S. Prof. థైరాయిడ్, హెర్నియా, వరిబీజం, పిత్తాశయం. మొ॥ ★ డా॥ ఫెహమీనా. M.D. గర్భిణీ & స్త్రీవ్యాధి నిపుణులు. KGN హాస్పిటల్, KVR గార్డెన్, కర్నూలు. ★ హెల్త్‌కార్డ్ సౌకర్యం కలదు. 94417 64542.

## ENT

**శ్రీదేవిచంద్ర ENT** హాస్పిటల్ ఈ వర్షకాలంలో తుమ్ములు, తలనొప్పి,దగ్గు,దమ్ము, అలర్జీతో ఊపిరాడక నిద్రలేక సతమతమవుతున్నారా! మీకు చెవి, ముక్కు మరియు గొంతులో ఎటువంటి సమస్యలకైన నేరుగా సంప్రదించండి. డా॥ చంద్రశేఖర్ ENT స్పెషలిస్ట్, సంస్కృతి బట్టలషాపు వెనుక న్యూటౌన్, మ.నగర్ Cont: 9848421036 (మా వద్ద చెవి వినికిడికి పరీక్షలు చేసి వినికిడి యంత్రములు అమర్చబడును)

## SKIN

**డా॥ ఎస్.కొండారెడ్డి,** M.D. D.D. చర్మవ్యాధుల నిపుణులు, ప్రొఫెసర్ (Retd) క్లినిక్: అపోలో ల్యాబ్ దగ్గర, 3వ లైను, ఎస్.ఆర్.పేట, కర్నూలు. చర్మవ్యాధులు, HIV/ఎయిడ్స్, సుఖవ్యాధులు, సెక్స్ సమస్యలు ప్రత్యేకముగా చూడబడును. 08518 - 228666, 89787 66142.

## HEARING AIDS

**వినికిడి మిషన్లు,** స్పీచ్‌థెరపి మీ వినికిడి శాతానికి తగిన డిజిటల్, ఒరిజినల్ మిషన్లు కంపెనీ ధరలకు లభించును. మహబూబ్‌నగర్, శెట్టి కాంప్లెక్ ఎదురుగా ✆ 9676804819.

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

# ప్రతి ఒక్కరు క్రీడల్లో రాణించాలి : డీఈవో


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఈవో వేణుగోపాల్

**గద్వాల న్యూటౌన్, న్యూస్‌టుడే :** ప్రతి ఒక్కరు క్రీడలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, చదువుతో పాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమని డీఈఓ వేణుగోపాల్ అన్నారు. శనివారం ఉదయం ఇండోర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14, అండర్-17 క్రికెట్ ఎంపికలను ఆయన ప్రారంభించారు. అనంతరం డీఈఓ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఎంపికలన్ని నిస్పక్షపాతంగా జరుగుతాయన్నారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం గత సంవత్సరం జాతీయ స్థాయిలో రాణించిన క్రికెట్ క్రీడాకారులైన అరుణ్, సాయిలను డీఈఓ సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరి బీఎస్ ఆనంద్, శ్రీనివాసులు, తిరుపతి, కృష్ణ, శ్రీను, బీసన్న, ఆనంద్, మోహన్‌మురళి, ఉమాకాంత్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కష్టాలను పరిష్కరించేందుకు ముందుంటాం

**మానవపాడు, న్యూస్‌టుడే :** విద్యను మించినది ఏదీ లేదని ప్రతి ఒక్క విద్యార్థికి మెరుగైన చదువు అందించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని పారిశ్రామికవేత్త కిశోర్, జల్లాపురం సర్పంచి చిన్నతిరుపతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రిసోర్స్ భవనంలో మానవపాడు, ఉండవల్లి మండలాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించి తెలుగు భారతి పుస్తకాలను అందించారు. ప్రభుత్వం చేపట్టిన ట్రిపుల్ ఆర్స్ కార్యక్రమానికి ఉపయోగపడేలా తెలుగు భారతి పుస్తకాన్ని రూపొదించి విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. తెలుగును మరిచిపోకుండా తెలుగులో తప్పులు లేకుండా చదివేలా ఉపాధ్యాయులు విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలను పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శివప్రసాద్, విశ్రాంత ఎంఈవో దేవన్న, అమరేందర్‌రెడ్డి, కొండన్న, శ్రీధర్‌రెడ్డి, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


తెలుగు భారతి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

# మళ్లీ కల్తీకల్లు నురగలు

**(మొదటిపేజీ తరవాయి)** సారించిన జిల్లా పోలీసుశాఖ విస్తృతమైన దాడులతో సీహెచ్ వ్యాపారులను, కల్తీకల్లు అమ్మేవారిని హడలెత్తించింది. అయితే.. కల్తీకల్లును పూర్తిస్థాయిలో నిరోధించటంలో మాత్రం సఫలీకృతం కాలేకపోయింది. కల్తీకల్లు వ్యాపారాన్ని అరికట్టాల్సిన పూర్తి బాధ్యతలున్న ఆబ్కారీ పోలీసులు సివిల్ పోలీసులు చేస్తున్న దాడులకు అండగా నిలబడకపోవటం, ఈ రెండు శాఖల నడుమ సమన్వయలోపమే దీనికి ప్రధాన కారణం. ప్రస్తుతం జిల్లాలో మరోమారు సీహెచ్ కలిపిన కల్తీకల్లు విక్రయాలు జోరందుకున్నాయి. నెల రోజుల క్రితం రాష్ట్రస్థాయిలో దీర్ఘకాలంగా ఒకేచోట పాతుకుపోయి కల్తీ వ్యాపారానికి వత్తాసు పలుకుతున్న అధికారులను పెద్దఎత్తున బదిలీ చేశారు. అదే క్రమంలో గద్వాల ప్రాంతంలో కూడా ఆరోపణలున్న ఎక్సైజ్ సూపరింటెండెంటుతోపాటు సీఐలను ఇక్కడి నుంచి బదిలీ చేశారు. వారి స్థానంలో ఇక్కడకు బదిలీపై రావాల్సిన అధికారులు ఇప్పటివరకు బాధ్యతలు తీసుకోకపోవటం.. ఉన్నవారికి హరితహారం అదనపు బాధ్యతలు అప్పగించటం వల్ల సీహెచ్ కల్లు విక్రయాలపై పర్యవేక్షణ లోపించింది. దీంతో గత ఇరవై రోజులుగా ఈ విక్రయాలు మళ్లీ జోరందుకున్నాయి. కొన్ని గ్రామాల పొలాల్లో అనుమతి లేని కల్లు డిపోలను ఏర్పాటుచేసి మరీ కల్తీకల్లు తయారు చేస్తుండగా.. జిల్లాలోని మరికొన్ని గ్రామాలో కల్లు సొసైటీల ముసుగులో ఇళ్లలోనే సీహెచ్ కలిపిన కల్లు తయారు చేసి విక్రయాలు సాగిస్తున్నారు. గతంలో పోలీసు దాడులతో సీహెచ్ వ్యాపారాన్ని మూసేసిన మాఫియా మళ్లీ మొదలు పెటినట్లు సమాచారం. గ్రామాలవారీగా ఏజెంట్లను నియమించుకొని, వారి ద్వారా అక్కడి కల్లు తయారీదారులకు సీహెచ్ చేరవేస్తున్నట్లు తెలిసింది.


కేటీ దొడ్డి మండలంలో కల్లు నింపేందుకు సిద్ధం చేసిన సీసాలు

**ఇంటిదొంగను పట్టుకోవటం కష్టమే :** సీహెచ్ వ్యాపారానికి అడ్డుకట్ట వేస్తే ప్రమాదకరమైన ఈ మత్తుపదార్థం కలిపిన కల్లు విక్రయించకుండా ఉంటారని భావించిన జిల్లా పోలీసు అధికారి సివిల్ పోలీసుల ద్వారా ఆ ధందాపై ఉక్కుపాదం మోపారు. ఈ క్రమంలో ఆబ్కారీ శాఖ ఇంటిదొంగలా వ్యవహరిస్తుండటం వల్ల సీహెచ్ కల్లు విక్రయాలు 20 రోజులుగా మళ్లీ ఊపందుకున్నాయి. గ్రామాలవారీగా బాధ్యతలు చూస్తున్న ఆబ్కారీ అధికారులు స్థానికంగా విక్రయిస్తున్న కల్లు శాంపిళ్లు తీసుకు వెళ్లటమే కానీ, ఎవరిపైనా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కేవలం కంటితుడుపు చర్యలు తప్ప సీహెచ్ కల్లు అమ్మకాలను మాత్రం అరికట్టలేకపోతున్నారనే ఆరోపణలున్నాయి. గ్రామాల్లో వృత్తి పేరుతో సొంత సొసైటీలు నిర్వహిస్తున్న కల్లు వ్యాపారులు ప్రతిరోజు కల్లులో సీహెచ్ కలపకుంటే కల్లు అమ్మకాలు సాగవు. ఎందుకంటే జిల్లాలో ఈతచెట్లే కరవు. కాబట్టి, కల్లులో కలపటం కోసం వ్యాపారులు ఇతర ప్రాంతాల నుంచి సీహెచ్ కేజీ రూ.500 నుంచి రూ.800 వరకు వెచ్చించి కొనుగోలు చేసి నిల్వ చేసుకొని కల్లులో కలిపి విక్రయాలు చేస్తుంటారు. ప్రతిరోజు జిల్లా మొత్తంలో కల్లులో కలిపే మత్తుమందు అయిన సీహెచ్ 500 నుంచి 700 కేజీల వరకు వాడుతున్నట్లు అంచనా. ప్రతినెలా 21 నుంచి 25 క్వింటాళ్ల వరకు సీహెచ్ కల్లులో కలిపి కల్లుప్రియుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు వ్యాపారులు. దొరికితే కేసులు.. లేదంటే దొరల్లా తిరగటం నడిగడ్డ ప్రాంతంలో మామూలైపోయింది.

● నెట్టెంపాడులో ఎప్పటినుంచో సీహెచ్ కలిపిన కల్లు విక్రయాలు జరుగుతున్నాయని ఆ గ్రామ యువకులు ఎన్నోసార్లు ఫిర్యాదులు చేస్తే.. ఇప్పటికి ఆబ్కారీ అధికారులు రెండు కళ్లు తెరిచారు. ఇలాంటి గ్రామాల చిట్టా విప్పితే చాంతాడంత ఉంటుంది. కేటీ దొడ్డి మండలంలోని నందిన్నె, గువ్వలదిన్నె, గంగన్‌పల్లి పాగుంట, ఇర్కిచేడు, రంగాపురం, బస్వాపురం, ధరూరు మండలంలోని ధరూరు, ర్యాలంపాడు, ఉప్పేరు, ద్యాగదొడ్డి, గుడ్డెందొడ్డి, గార్లపాడు, నీలహళ్లి, మల్దకల్ మండలంలోని మల్దకల్, దాసరిపల్లి, ఉలిగేపల్లి బిజ్వారం, మద్దెలబండ, గద్వాల పట్టణ శివారు ప్రాంతాలతోపాటు ఇతర గ్రామాల్లోనూ సీహెచ్ కలిపిన కల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఇవి ఉదాహరణకు కొన్ని గ్రామాలు మాత్రమే. జిల్లాలో ఇలా గ్రామ సొసైటీల ముసుగులో సీహెచ్ కల్లు విక్రయాలు జరుగుతున్న గ్రామాలు వందకుపైగా ఉంటాయి.

**హరితహారంలో ఉండటం వల్లే.. :** సిబ్బంది మొత్తం హరితహారం పథకంలో ఈతమొక్కలు నాటించే పనిలో ఉన్నారు. దాదాపు 4.50 లక్షల ఈతమొక్కలు నాటించాలని లక్ష్యం విధించారు. దీంతో గ్రామాల్లో కల్లు విక్రయాలపై పర్యవేక్షణ కొరవడిన మాట వాస్తవమే. సీహెచ్ కలిపిన కల్లు విక్రయాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు మాకు సమాచారం ఇస్తే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ దళాలకు సమాచారం ఇచ్చి దాడులు చేయిస్తాం. మరో రెండు మూడు రోజుల్లో హరితహారం లక్ష్యం పూర్తయితే.. కల్తీకల్లు విక్రయాలపై పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తాం.

**- ప్రసాద్, ఆబ్కారీ ఇంఛార్జి సీఐ**

## చికెన్ ధరలు

| | వెన్‌కాబ్ | సుగుణ |
|---|---|---|
| ఫారెం | 86-00 | 88-00 |
| రిటైల్ | 101-00 | 103-00 |
| డ్రెస్ట్ | 141-00 | 149-00 |
| స్కిన్‌లెస్ | 167-00 | 175-00 |

# ఎంబీ టీకాపై అప్రమత్తంగా ఉండాలి

**అయిజ, న్యూస్‌టుడే :** ఎంబీ టీకాపై వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రుబెల్లా బాహ్య విస్తరణ రాష్ట్ర అధికారి రమేశ్ పేర్కొన్నారు. శనివారం అయిజలో బ్రైట్‌స్టార్స్ పాఠశాల, కేజీబీవీ పాఠశాలల్లో నిర్వహించిన ఎంబీ టీకా శిబిరాలను ఆయన తనిఖీ చేశారు. పిల్లలకు టీకాలు ఏవిధంగా వేస్తున్నారని ఆరా తీశారు. టీకా వేసిన తరువాత పిల్లలకు ఏదైనా అస్వస్థత లేదా ఇతర ఆరోగ్య సమస్యలు వస్తున్నాయా అనే దానిపై సిబ్బంది దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యుడు డా.మాలకొండయ్య, హెచ్‌ఎం దివ్య జ్యోతి పాల్గొన్నారు.

**ఉండవల్లి :** ప్రాణాంతకమైన మీజిల్స్, రుబెల్లా వంటి వ్యాధులు చిన్న పిల్లల దరి చేరకుండా రూపుమాపేందుకు కృషి చేస్తున్నట్లు గద్వాల జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ నాగరాజుశెట్టి అన్నారు. శనివారం మండల కేంద్రంలో మీజిల్స్, రుబెల్లా టీకాపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా ఎంఆర్ టీకాను వేయించాలని సూచించారు. టీకాను అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలల్లో వేస్తారని, తప్పకుండా టీకాను వేయించి పిల్లలు ప్రమాదకర వ్యాధుల నుంచి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో నరేంద్రబాబు, ఏఎన్ఎంలు వినోదిని, షాజహాన్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలను దర్శించుకున్న పోస్టుమాస్టర్ జనరల్

**అలంపూర్, న్యూస్‌టుడే :** అష్టాదశ శక్తిపీఠాలలో అయిదో శక్తిపీఠమైన జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను శనివారం హైదరాబాద్ పోస్టుమాస్టర్ జనరల్ విద్యాసాగర్ రెడ్డి దర్శించుకున్నారు. వారికి అర్చకుడు ధనుంజయ, సీనియర్ అసిస్టెంట్ చంద్రయ్య స్వాగతం పలికారు. ప్రథమంగా స్వామి వారికి అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆలయాల విశిష్టతను వివరించి శేషవస్త్రాలు అందజేశారు.

# పాఠశాల సంచికతో విద్యార్థుల్లో నైపుణ్యం

**అయిజ, న్యూస్‌టుడే :** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రచురించే సంచికలు విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొదిస్తాయని, ఉత్తీర్ణతశాతం మెరుగుపడుతుందని సాంకేతిక విద్య పరిశోధన సంస్థ రాష్ట్ర డైరెక్టర్ రమణకుమార్ పేర్కొన్నారు. శనివారం మేడికొండ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఆగస్టీన్ హైదరాబాదులో ఆయనను కలిసి మేడికొండ విజ్ఞాన కిరణం పాఠశాల సంచికను ఆయనకు అందజేశారు. సంచిక చదివిన అనంతరం ఆయన విద్యార్థులకు ఇలాంటి సంచికలు సమాజంలో వచ్చే మార్పులు, విజ్ఞానం అందిస్తాయని అభినందించారని ఆగస్టీన్ పేర్కొన్నారు.


విజ్ఞాన కిరణం సంచికను అందుకుంటున్న సాంకేతిక విద్య పరిశోధన సంస్థ రాష్ట్ర డైరెక్టర్ రమణకుమార్

# మహిళ మృతదేహం తరలిస్తుండగా ప్రమాదం

## తల్లి, బంధువులు ముగ్గురికి గాయాలు

**ఉండవల్లి, న్యూస్‌టుడే :** వనపర్తి జిల్లా పెద్దగూడెంకు చెందిన సురేష బేగంకు అనారోగ్యం కారణంగా కుటుంబసభ్యులు ఈ నెల 17వ తేదీన కర్నూలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఆమె చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. తల్లి ఇశ్రాంత్ బేగం, కుటుంబ సభ్యులు ఖదీరున్నిసా బేగం, నవాజ్‌ఖాన్, మహమ్మద్, ఇలియాజ్ మృతదేహాన్ని కర్నూలు నుంచి అంబులెన్స్‌లో స్వగ్రామానికి తీసుకెళ్తున్నారు. ఇందులో నవాజ్‌ఖాన్, మహమ్మద్, ఇలియాజ్ ముగ్గురు ద్విచక్రవాహనంపై అంబులెన్సును అనుసరిస్తున్నారు. ఇటిక్యాలపాడు స్టేజీ సమీపంలోకి రాగానే అక్కడి కల్వర్టును ఢీకొని కిందపడ్డారు. గమనించిన తల్లి అంబులెన్సులో నుంచి దిగి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రైవేట్ వాహనంలో కర్నూలుకు తరలించే ప్రయత్నం చేస్తోంది. ఇదే సమయంలో హైదరాబాద్ నుంచి కర్నూలు వైపు వెళ్తున్న కారు ఇశ్రాంత్‌బేగంను ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఇశ్రాంత్‌బేగంకు కూడా గాయాలు కాగా చికిత్స నిమిత్తం నలుగురిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇశ్రాంత్ బేగం కుతూరు ఖదీరున్నిసాబేగం ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఉండవల్లి ఠాణా ఏఎస్సై రాంచందర్ జీ తెలిపారు.

# పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలి

**మానవపాడు, న్యూస్‌టుడే :** ఉద్యోగుల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వాలు కాలం గడుపుతున్నాయని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రిసోర్స్ భవనం ముందు 'సెప్టెంబర్ 1 సామూహిక సెలవు' నిరసన కార్యక్రమం గోడపత్రికను ఆవిష్కరించారు.

# అలంపూర్

## శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలి

**అలంపూర్, న్యూస్‌టుడే:** అలంపూర్ ఠాణాలో శనివారం గణేష్ ఉత్సవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిపేందుకు అందరూ సహకరించాలని ఎస్సై ప్రవీణ్‌కుమార్ సూచించారు. గణేష్ మండపాల ఏర్పాటుకు పోలీస్‌ల అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం ఊరేగింపులో సంయమనం పాటించాలని పేర్కొన్నారు.

## నేడు వయోజనులకు పరీక్షలు

**రాజోలి, న్యూస్‌టుడే :** అన్ని గ్రామాలలో ఆదివారం సాక్షరభారత్ ఆధ్వర్యంలో ఎన్ఐవోస్ పరీక్షలు నిర్వహించనున్నట్లు మండల సమన్వయకర్త బుజ్జమ్మ తెలిపారు. 15 సంవత్సరాలు దాటిన వయోజనులకు నేషనల్ లిటరసీ మిషన్ అథారిటీ (ఎన్ఎల్ఎంఏ) ద్వారా ఈ పరీక్షలు నిర్వహిస్తామని, ఉత్తీర్ణులైన వారికి ధ్రువీకరణ పత్రం అందజేస్తామన్నారు. కొత్తగా అక్షరాలు నేర్చుకున్నవారు, బడి మధ్యలో మానేసిన వారు ఈ పరీక్షలు రాయవచ్చన్నారు.

# రాయితీలకు మంగళం



### కనిపించని అమ్మహస్తం

### కిరోసిన్, చక్కెర, గ్యాస్‌పై రాయితీల ఎత్తివేత

### పేద, మధ్యతరగతి వర్గాలపై తీవ్ర ప్రభావం

**పేద, మధ్య తరగతి ప్రజలకు అందించే నిత్యవసర సరకులపై కేంద్ర ప్రభుత్వం రాయితీలను ఎత్తివేయడంతో ప్రజలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గతంలో అమ్మహస్తం పథకం పేరుతో అందించే 9 సరకులను ఒకటి, రెండింటికే పరిమితం చేయడంతో పేద ప్రజలకు ఆర్థిక భారం తప్పడం లేదు. కేంద్ర ప్రభుత్వం కూడా క్రమంగా రాయితీలకు మంగళం పాడుతుండటంతో మూలిగే నక్కపై తాటికాయ వేసినట్లుగా తయారైంది. మొన్న చక్కెర, నిన్న కిరోసిన్, తాజాగా వంటగ్యాస్ రాయితీలను ఎత్తేసింది. ఊహించని పరిణామాలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.**

**– న్యూస్‌టుడే, రాజోలి**

### అమ్మహస్తం జాడేది.. ?

కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూ.99 లకే 9 రకాల సరకులు అంటూ అమ్మహస్తం పథకాన్ని ప్రవేశపెట్టింది. నియోజకవర్గంలోని వడ్డేపల్లి, అలంపూర్, మానవపాడు, ఇటిక్యాల, అయిజ మండలాల్లోని 105 గ్రామ పంచాయతీల పరిధిలోని మొత్తం 175 చౌకధర దుకాణాల ద్వారా తొమ్మిది సరకులను అందించారు. నియోజకవర్గంలో రూ.3.50 లక్షల జనాభా ఉండగా, మొత్తం 81,052 ఎఫ్ఎస్‌సీ(ఫుడ్ సెక్యూరిటీ కార్డులు) కార్డులకు నిత్యవసర సరుకులు అందిస్తున్నారు. గతంలో రాయితీపై బియ్యం, పామాయిల్, కందిపప్పు, చింతపండు, చక్కెర, ఉప్పు, కారం, గోధుమలు, పసుపు పంపిణీ చేసేవారు. అప్పుడు తక్కువ ధరకు వచ్చే సరకులతో పేద ప్రజలకు ఆర్థికంగా ఇబ్బంది ఉండేది కాదు. ప్రతి కుటుంబంపై సరకుల భారంతో పాటు గ్యాస్ రాయితీ అదనపు ఖర్చు భారం పడుతోంది. తాజా నిర్ణయం ప్రతి నెలా నియోజకవర్గంపై రూ. లక్షల భారంగా మారుతోంది. దీనిపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేఖత వ్యక్తం అవుతోంది.

**చక్కెర భారం.. :** అమ్మహస్తం సరకుల పంపిణీ గడిచిన మూడేళ్లుగా నిలిచిపోయింది. క్రమంగా పామాయిల్, కందిపప్పు, ఇతర సరకుల పంపిణీని నిలిపివేశారు. తాజాగా అయిదు నెలల నుంచి బియ్యంతో పాటు అందించే చక్కెర, కిరోసిన్‌పై కేంద్ర ప్రభుత్వం రాయితీలను ఎత్తివేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం భారాన్ని మోయలేక చౌక ధర దుకాణాల్లో చక్కెర పూర్తిగా నిలిపి వేయగా, రెండు లీటర్ల నుంచి కిరోసిన్ ఒక లీటరు మాత్రమే అందజేస్తున్నారు. ఫలితంగా బయటి మార్కెట్‌లో సరకులు కొనలేక పేదలు అల్లాడుతున్నారు. చౌక దుకాణాల్లో రూ.15లకు అందించే కిలో చక్కెర మార్కెట్‌లో రూ.44 వెచ్చించి కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఇలా ప్రతి నెలా నియోజకవర్గాలపై రూ. 23.50 లక్షల భారం పడుతోంది.

**క్రమంగా ధర పెంచుతూ.. రాయితీ తగ్గిస్తూ :** గ్యాస్ కనెక్షన్లపై రాయితీని ఎత్తివేయాలని కేంద్రం నిర్ణయించింది. దీనివల్ల నియోజకవర్గంపై ఏడాదికి రూ.1.65 కోట్ల భారం పడుతోంది. ఏడు మండలాల్లో మొత్తం 30,100 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఒక సిలిండర్‌ను ప్రస్తుతం రూ. 596 వెచ్చించి తీసుకుంటే రాయితీ పోను రూ.94 వినియోగదారుల ఖాతాల్లో జమ అయ్యేవి. ప్రస్తుతం కేంద్రం నిర్ణయంతో చమురు సంస్థలు ప్రతి నెలా రూ.4 పెంచుతూ. . క్రమంగా రాయితీ ఎత్తివేయనున్నారు. ఒక్కో వినియోగదారుడు సగటున ఏడాదికి 8 నుంచి 10 సిలిండర్లను వినియోగిస్తున్నారు. ఈ లెక్కన మొత్తం 1,76,000 సిలిండర్ల వినియోగిస్తే రూ.1.65 కోట్ల భారం పడుతోంది.

**నియోజకవర్గంలో ప్రజాపంపిణీ ఇలా..**

| మండలం | ఎఫ్ఎస్‌సీ కార్డులు | చౌకధర దుకాణాలు |
|---|---|---|
| అయిజ | 20,582 | 46 |
| వడ్డేపల్లి | 19,470 | 36 |
| ఇటిక్యాల | 12,860 | 28 |
| మానవపాడు | 13,240 | 31 |
| అలంపూర్ | 14,900 | 34 |



చౌకధర దుకాణంలో బియ్యం పంపిణీ



**అధిక ధరలతో ఆర్థిక భారం.. :** రేషన్ దుకాణాల్లో నిత్యవసర సరకుల పంపిణీ సక్రమంగా లేక నిరుపేదలందరూ అవస్థ పడుతున్నారు. రాయితీపై ఇచ్చే కందిపప్పు, చక్కెర, పామాయిల్ ఎంతగానో ఉపయోగపడేవి. అవి ఏమీ ఇవ్వడం లేదు. కేవలం బియ్యంతో సరిపెడుతున్నారు. మిగితా సరకులకు బయటి దుకాణాల్లో అధిక ధరలు వెచ్చించి కొనుగోలు చేసుకుంటున్నాం. దీనివల్ల ఆర్థిక భారం పెరుగుతోంది. దీనికి తోడు గ్యాస్ రాయితీ ఎత్తివేస్తే మాలాంటి పేద కుటుంబాలకు అవస్థ తప్పవు.

**– ఖలీల్, మాన్‌దొడ్డి**



**రాయితీపై సరకులు అందించాలి.. :** రేషన్ దుకాణాల్లో కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారు. మనిషికి ఆరు కిలోల బియ్యం ఇస్తున్నామని చెప్పుకొంటున్న ప్రభుత్వం, మిగితా సరకులు పూర్తిగా నిలిపి వేశారు. ఖాళీ అన్నంతో భోజనం చేయాలా. .? సరకులు ఇవ్వకపోవడంతో పెరిగిన ధరలకు బయటి మార్కెట్‌లో సరకులు కొనుగోలు చేయడం ఆర్థికంగా ఇబ్బంది కలుగుతుంది. రేషన్ దుకాణాల్లో గతంలో ఇచ్చే సరకులతో పండుగలకు ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదు. పేద ప్రజలకు ఇబ్బంది లేకుండా రాయితీపై సరకులు అందించాలి.

**– రాజేష్, రాజోలి**

**ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలి :** ప్రభుత్వం నుంచి వచ్చే సరకులను రేషన్ దుకాణాలకు పంపిస్తున్నాం. గతంలో వచ్చే అమ్మహస్తం సరకులను ప్రభుత్వమే నిలిపివేసింది. ఈ సమస్యను ఉన్నతాధికారులకు తెలిపాం. ప్రభుత్వమే దీనిపై నిర్ణయం తీసుకోవాలి.

**– చంద్రశేఖర్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి**

## భూ ఆక్రమణలకు పాల్పడితే చర్యలు



గ్రామసభలో మాట్లాడుతున్న తహశీల్దార్

**అమరవాయి (మానవపాడు), న్యూస్‌టుడే :** గ్రామాల్లో భూ ఆక్రమణలకు ఆస్కారం లేకుండా చేస్తామని తహశీల్దార్ మున్నెప్ప అన్నారు. శనివారం మండల పరిధిలోని అమరవాయిలో రెవెన్యూ గ్రామసభను నిర్వహించారు. తహశీల్దార్ మున్నెప్ప మాట్లాడుతూ.. గ్రామాల్లో చాలా వరకు రెవెన్యూ రికార్డుల పరంగా హక్కుదారులు మృతి చెందారని వారి వారసులు, కుమారులు, బంధువులను పిలిచి కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు రెవెన్యూ దస్త్రాలను నవీకరిస్తున్నామన్నారు. పాసుపుస్తకాల్లో, ఆర్‌వోఆర్, పహానీ, పాసు పుస్తకాల్లో పేర్లు, సర్వే నెంబర్లు తప్పులుగా ఉన్న వాటిని నిర్ధరించి సరి చేశామన్నారు. గ్రామాల్లో భూ అక్రమణకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, గ్రామ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చీరల వేలంతో రూ.12వేల ఆదాయం

**అలంపూర్, న్యూస్‌టుడే :** అలంపూర్ జోగులాంబ అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలను శనివారం వేలం పాట నిర్వహించారు. 106 చీరలకు రూ.12,730 ఆదాయం సమకూరినట్లు ఈవో గురురాజ తెలిపారు.

## సామూహిక సెలవుకు సిద్ధం కావాలి



భూంపూర్‌లో పీఆర్టీయూ సభ్యత్వాన్ని అందజేస్తున్న నాయకులు

**అయిజ :** ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కొత్త పింఛను విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని భూంపూర్, సీటీపాడు, కేశవరం, వేణిసోంపూర్, ఉత్తనూరు, మూగోనిపల్లి, కొత్తూరు, టీటీదొడ్డి, సింధనూరు పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి వివరించారు. సెప్టెంబర్ 1న అన్ని ఉద్యోగ సంఘాలు సామూహిక సెలవుకు సిద్ధపడ్డాయని దాన్ని విజయవంతం చేయాలన్నారు. అనంతరం పీఆర్టీయూ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రవి, భీమేశ్వర్‌రెడ్డి, ఏబేలు, రమేశ్, శివశంకర్‌రెడ్డి, రాజ్‌కుమార్, నరసింహులు, విదుర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఉండవల్లి :** సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టీఎస్‌సీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీన జిల్లా కేంద్రాల్లో చేపట్టనున్న ఖిలాఫత్ డే కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టీఎస్ సీపీఎస్ ఈఏ ఉండవల్లి మండల అధ్యక్షులు రాజగోపాల్‌రెడ్డి కోరారు. కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికలను శనివారం ఉండవల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాతపింఛన్ విధానాన్ని రూపొందించేంత వరకు పాలకవర్గాలపై ఒత్తిడి తీసుకరావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం రామలక్ష్మారెడ్డి, సుందర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, సీపీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా క్రీడా పోటీలు



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

**మానవపాడు, న్యూస్‌టుడే :** క్రీడలతో విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుందని ప్రధానోపాధ్యాయుడు చిన్నయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. జల్లాపురం, చెన్నిపాడు, మానవపాడు ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో ఉత్సాహంగా పోటీపడ్డారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపిస్తామని హెచ్‌ఎం చిన్నయ్య పేర్కొన్నారు. పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవనం కోసం స్థల పరిశీలన

**రాజోలి, న్యూస్‌టుడే :** మండల కేంద్రమైన రాజోలిలో కొన్ని రోజులుగా ఎటూ తేల్చని పంచాయతీ భవన నిర్మాణ స్థల సమస్య ఎట్టకేలకు ఓ కొలిక్కి వచ్చింది. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో తహశీల్దార్ వరలక్ష్మి ఆదేశాల మేరకు ఆర్ఐ ప్రశాంత్‌గౌడ్, ఇతర రెవెన్యూ అధికారులు కొత్త రాజోలిలోని పునరావాస గృహాల మధ్య పంచాయతీ భవన నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం సమీపంలో స్థలాన్ని పరిశీలించారు. ఎంత మేర స్థలం అవసరం అవుతుందనే విషయాలను పరిశీలించారు. దీనిపై ప్రజల సంతకాలతో పంచనామా నిర్వహించారు. ఈ పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని వారి ఆదేశాల మేరకు చర్యలు చేపడతామని ఆర్ఐ తెలిపారు. కొత్త రాజోలిలోనే ప్రభుత్వ కార్యాలయంలో నిర్మించాలని గతంలో జిల్లా అధికారులను పలుమార్లు కోరడం జరిగిందని, దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్, డీపీవో, ఇంజినీరింగ్, రెవెన్యూ అధికారులు కొత్త గృహాల మధ్యే భవనం నిర్మించేందుకు చర్యలు ప్రారంభించడం ఎంతో హర్షణీయమని వరద నిర్వాసిత కమిటీ సభ్యులు రంగరాజు, ఆశీర్వాదం, వెంకన్న, సోమయ్య, జయసింహారెడ్డి, సుభాన్ అన్నారు. ముందు ముందు అన్ని కార్యాలయాలు ఇక్కడే నిర్మించేలా చూడాలని వారు అధికారులను కోరారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు, గ్రామస్థులు

**అలంపూర్**

| | | | |
|---|---|---|---|
| టెలిఫోన్ ఎక్స్ఛేంజీ - 241298 | పోలీస్ స్టేషన్ - 241333 | ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ - 241345 | మండల పరిషత్ - 241330 |
| అవినీతి నిరోధక శాఖ: 9440446143 | | తహసిల్దారు కార్యాలయం - 241334 | కమ్యూనిటీ ఆసుపత్రి - 241300 |
| మెజిస్ట్రేట్ కోర్టు - 241337 | సబ్ రిజిస్ట్రార్ - 241214 | శ్రీశైలం ప్రాజెక్టు కార్యాలయం - 241328 | గ్రామీణ వికాస బ్యాంక్ - 241354 |
| సబ్ ట్రెజరీ - 241351 | జోగుళాంబ ఆలయం - 241327 | స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ - 241326 | విద్యుత్తు కార్యాలయం - 241340 |

# అలంపూర్

## గ్రామాల్లో గొర్రెలను పరిశీలించాలి

**శాంతినగర్ :** వడ్డేపల్లి మండల పశువైద్యశాలలో సిబ్బందితో పశువైద్యులు మధుసూదన్ శనివారం సమావేశం నిర్వహించారు. గొర్రెల పెంపకందారులకు అందజేసిన గొర్రెలను గ్రామాలవారీగా పరిశీలించాలని ఆదేశించారు. పశువులకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గొర్రెల వివరాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామన్నారు. డా. పుష్పలత, వరప్రసాద్, కార్తీక్ పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో శ్రావణ పూజలు

## ఆలయాల్లో మహిళల సందడి

**రాజోలి, న్యూస్‌టుడే :** శ్రావణమాసం చివరి శనివారాన్ని పురస్కరించుకొని మండలకేంద్రమైన రాజోలి గ్రామంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఊరేగింపుగా వెళ్లి పవిత్ర నదీ జలాలను తీసుకొచ్చి, భజనలు చేసుకుంటూ గ్రామం నుంచి ముండ్లదిన్నె గ్రామ సమీపంలోని ఇరుకంపల్లి ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి తిరిగి గ్రామానికి ఊరేగింపుగా వచ్చి ఇక్కడి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, ఆకుపూజ, మహామంగళారతి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి నామ స్మరణలతో ఆలయం మార్మోగింది. అనంతరం పూజారి అడవిస్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామంలోని సత్సంగం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



భజనలు చేస్తూ వెళ్తున్న ఆంజనేయస్వామి భక్తులు

**ఇటిక్యాల :** శ్రావణ మాసం చివరి శనివారం పురస్కరించుకొని మండల కేంద్రంలోని చారిత్రక చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు సామూహిక సత్య నారాయణ స్వామి వ్రతోత్సవంను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణ మాసం చివరి రోజు కావడంతో ఆలయ ఆవరణలో అర్చకుల ఆధ్వర్యంలో మహిళలు నిష్ఠతో సత్య నారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. ఇంటి నుంచి తెచ్చి స్వామి వారికి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం వారు పంపిణీ కంకనం, కుంకుమ, ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సులోచనమ్మ, తిరుమల తిరుపతి దేవస్థానం, విశ్వహిందూ పరిషత్తు ఉత్తమసేవ పురస్కార గ్రహీత రామాచారి, జోగులాంబ గద్వాల జిల్లా అర్చక సమాఖ్య ప్రధాన కార్యదర్శి వేణయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

### ఆలయాలు కిటకిట

**ఉండవల్లి :** శ్రావణమాసంలో చివరి శనివారాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బూడిదపాడు ఆంజనేయస్వామి ఆలయంలో స్వామి వారికి అర్చకులు హనుమాన్ చాలీసా, హోమాలు, ఆకుపూజ మొదలగు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భజనలు, అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. శ్రావణమాసంలో చివరి శనివారం కావడంతో ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. భక్తులు మొక్కులు తీర్చుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

**వరుణుడి కోసం పూజలు :** వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ అలంపూర్ మండలం లింగనవాయి గ్రామానికి చెందిన గ్రామస్థులు, రైతులు శనివారం బూడిదపాడులోని ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు గ్రామం నుంచి ఎడ్ల బండ్లతో ప్రదర్శనగా ఆలయం వరకు వచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, రైతులు, యువకులు పాల్గొన్నారు.

## 22న విద్యార్థులకు ఉపన్యాస పోటీలు

**రాజోలి, న్యూస్‌టుడే :** నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం (ఎన్‌టీఎస్‌ఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీన మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండల స్థాయి ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి హెచ్‌ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా సుస్థిర అభివృద్ధి అనే అంశంపై నిర్వహించే ఈ పోటీలలో మండలంలో 6 నుంచి 10వతరగతి వరకు చదువుతున్న విద్యార్థులంతా పాల్గొనాలని ఆయన సూచించారు. విజేతలుగా నిలిచిన వారికి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి, నగదు బహుమతులను అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**ఇటిక్యాల :** ఎన్‌టీఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 22న జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపన్యాస పోటీలను నిర్వహించనున్నట్లు ఎస్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ భాస్కర్‌రెడ్డి తెలిపారు.

**ఉండవల్లి :** ఈ నెల 22వ తేదీన స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎన్‌టీఎస్‌ఎఫ్ సభ్యులు ఖాజా బాషా, వెంకట్రాములు, హెచ్‌ఎం రామలక్ష్మారెడ్డి తెలిపారు. ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొనాలన్నారు.

## డిమాండ్లు పరిష్కరించాలంటూ తపాలా గ్రామ సేవకుల సమ్మె



రాజోలి: తపాలా కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న ఉద్యోగులు

**రాజోలి, న్యూస్‌టుడే :** న్యాయమైన తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ తపాలా గ్రామ సేవకులు మండలకేంద్రమైన రాజోలి గ్రామంలో సమ్మె నిర్వహించారు. ఆల్‌ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా 4వ రోజు రాజోలి తపాలా కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. సూచించిన సవరణలతో జీడీఎస్ రిపోర్ట్ అమలు చేయాలని, జీడీఎస్‌లకు 8 గంటల పని కల్పించి హోదా పెంచాలని డిమాండ్ చేశారు. పింఛన్లు అమలు చేయాలన్నారు. డిమాండ్ల పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సేవకులు యల్లప్ప, మద్దమ్మ, ధనలక్ష్మి, నాగేశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛాయాచిత్ర దినోత్సవం

**అయిజ, న్యూస్‌టుడే :** ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవాన్ని శనివారం అయిజలో ఘనంగా నిర్వహించారు. అయిజ మండల ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. స్థానిక కొత్త బస్టాండు సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఛాయాచిత్ర సృష్టికర్త లూయిస్ డాగ్రె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన సృష్టించిన ఛాయాచిత్రాలతో ప్రపంచానికి చేసిన మేలు అంతాఇంతా కాదన్నారు. నేడు ఛాయాచిత్రాలు లేనిదే ప్రపంచమే లేదన్నారు. అలాంటి ప్రపంచాన్ని కనీసం ఊహించుకోలేమన్నారు. అనంతరం సీనియర్ ఫొటో గ్రాఫర్లు బాషా, చంద్రశేఖర్, చిన్న నర్సప్పను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వెంకటేశ్, ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, నాయకులు తిరుమలేశ్ శెట్టి, కొండ, గోవిందు, రవి తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవాల్లో పాల్గొన్న ఫొటో, వీడియో గ్రాఫర్లు

## ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం

**ఉండవల్లి, న్యూస్‌టుడే :** వచ్చే నెల 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎంఈవో శివప్రసాద్ తెలిపారు. గురుపూజోత్సవ వేడుకల గురించి చర్చించేందుకు శనివారం ప్రాథమిక పాఠశాలలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక కోసం కమిటీని నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఆర్‌టీయూ, ఆపస్, యూటీఎఫ్ తదితర ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వంట ఏజెన్సీ మార్పు

**అయిజ :** పులికల్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన వంట ఏజెన్సీ మార్పు కోసం శనివారం తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించి మార్పు చేశారు. గతంలో ఉన్న ఏజెన్సీ సభ్యులు ఎక్కువ కాలం పాటు చేయడంతో వారిని మార్చేందుకు ఎస్‌ఎంసీ నిర్ణయించింది. తల్లిదండ్రుల సమావేశంలో ఓటింగ్ పద్ధతి నిర్వహించి సరోజమ్మను ఎంపిక చేసినట్లు ఎస్‌ఎంసీ ఛైర్మన్ స్వామిదాసు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌ఎంసీ సభ్యులు తాయన్న, రామాంజనేయులు, నాగరాజు, బాల, రామకృష్ణ, సీఆర్‌పీ పాగుంట తదితరులు పాల్గొన్నారు.

## సంఘాలు - కార్యవర్గాలు

**అలంపూర్‌చౌరస్తా (ఉండవల్లి), న్యూస్‌టుడే :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు విద్యార్థులు తమ వంతు కృషి చేయాలని బంగారు తెలంగాణ సాధనలో భాగస్వాములు కావాలని తెరాసవి జిల్లా సమన్వయకర్త కుర్వ పల్లయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని అలంపూర్ చౌరస్తాలోని విశ్వశాంతి, ప్రగతి డిగ్రీ కళాశాలలు, కళింగ, వైష్ణవి జూనియర్ కళాశాలల్లో కార్యవర్గాలను ఎన్నుకున్నారు. విశ్వశాంతి డిగ్రీ కళాశాల అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా సందీప్, భారతి, ఫర్‌జానా, ప్రగతి డిగ్రీ కళాశాల అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా అంజి, మైత్రి.. వైష్ణవి జూనియర్ కళాశాల అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా దినేష్, భారతి, కళింగ జూనియర్ కళాశాల అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా నందు, మహబూబ్‌బాషాను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. నాయకులు వేణు, కుర్వ రాజు, రామాంజి, అంజి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

**అలంపూర్ :** అలంపూర్‌లో తెరాసవి సభ్యత్వం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కార్యవర్గంను ఎంపిక చేశారు. కళాశాల అధ్యక్షుడుగా భద్రి, ఉపాధ్యక్షులుగా హరిత, భారతితోపాటు సభ్యులను ఎన్నుకున్నట్లు తెరాసవి జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య తెలిపారు.

## సమయపాలన పాటించాలి

**మానవపాడు, న్యూస్‌టుడే :** ప్రభుత్వ ఉపాధ్యాయులంతా ప్రార్థన సమయానికి హాజరు కావాలని, సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని ఎంఈవో శివప్రసాద్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని రిసోర్స్ భవనంలో మానవపాడు, ఉండవల్లి మండలాల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించాలన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలన్నారు. మధ్యాహ్న భోజనం విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. వెనకబడిన విద్యార్థులపై హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

## కాడెద్దుల వరుస.. తీరాలి వర్షం గోస

**రాజోలి, న్యూస్‌టుడే :** వర్షం కురువాలంటూ రాజోలి రైతులు పెద్దఎత్తున పూజలు నిర్వహించారు. గ్రామంలోని పునరావాస గృహాలకు చెందిన రైతులు కాడెద్దులను వరుస కట్టించి, భజనలు చేసుకుంటూ ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తరలివెళ్లారు. తుంగభద్ర నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించి పవిత్ర తుంగభద్ర జాలాలను తీసుకొచ్చారు. మార్గమధ్యంలో గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొత్తగా నిర్మించిన సీతారాములవారి ఆలయంలో అభిషేకాలు చేశారు. వర్షాలు కురిపించాలంటూ నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బసన్న, రైతులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



రాజోలి : కాడెద్దులతో ఊరేగింపు

### వరుణ దేవుడు కరుణించాలని పూజలు

**లింగనవాయి (అలంపూర్) :** మండలపరిధిలోని లింగనవాయి గ్రామస్థులు శనివారం వర్షాలు కురువాలని బుర్దిపాడు ఆంజనేయస్వామి ఆలయానికి ఎద్దుల కాడితో వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరైన వర్షాలు కురిసి పంటలు పండాలని వేడుకున్నారు.

## టీకా వేయడంపై స్వల్ప వివాదం

**శాంతినగర్, న్యూస్‌టుడే :** వడ్డేపల్లి మండలపరిధిలోని జూలకల్ స్టేజీలో టీకా వితరణపై వివాదం నెలకొంది. రుబెల్లా టీకా ప్రభుత్వ పాఠశాలలో కాకుండా ప్రైవేట్ పాఠశాలలో వేయడంపైన కాలనీవాసులు నిరసన వ్యక్తం చేశారు. ప్రైవేట్‌లో అయితే వద్దని గంటపాటు టీకా వేయించడాన్ని ఆపించారు. తర్వాత సిబ్బంది ప్రజలకు నచ్చచెప్పి చిన్నారులకు టీకాలు వేశారు.

**రామపురం :** రామపురం, జూలకల్, తిమ్మాజిపల్లే, జిల్లేడిదిన్నె, కొంకల గ్రామాలలో శనివారం మండలప్రాథమిక ఆర్యోగకేంద్రం వైద్యులు శ్వేతవాహనరెడ్డి ఆధ్వర్యంలో రుబెల్లా టీకాను విద్యార్థులకు వేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో షబ్బీర్‌ఉసేన్, శ్యామల, జయప్రకాష్‌రావు, ఉలిగెమ్మ, రంజిత్‌కుమార్, చిన్నబాబు పాల్గొన్నారు.

## శనివారం నాటి కూరగాయల ధరలు ( రూ.కిలో)



**అయిజ, న్యూస్‌టుడే:** **టమాట** – 50, **వంకాయ** – 50, **బంగాళ దుంప** – 40, **పచ్చిమిర్చి** – 50, **బెండకాయ** – 40, **బీరకాయ** – 40, **దోసకాయ** – 40, **చిక్కుడు** – 50, **గోకరకాయ** – 40, **బీన్స్** – 60, **దొండకాయ** – 40

# పేరులో ఆదర్శం... సమస్యలకు నిదర్శనం

- పాఠశాల బాల, బాలికలకు వసతిగృహం లేక అవస్థ
- గ్రామాల నుంచి నిత్యం రాకపోకలతో ఇబ్బందులు
- సకాలంలో బస్సు సదుపాయం లేక తరగతులు కోల్పోతున్న విద్యార్థులు

**గ్రామీణ పాంతాల్లోని నిరుపేద విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన కార్పొరేట్ విద్య అందించాలన్న ఉద్దేశంతో మండలాల్లో ఏర్పాటు చేసిన ఆదర్శ పాఠశాలలు సమస్యలను నిలయాలుగా మారాయి. అన్ని సామాజిక వర్గాల విద్యార్థులకు గురుకుల పాఠశాలలు మంజూరు చేస్తున్న ప్రభుత్వం.. ఆదర్శ పాఠశాలలకు వసతిగృహాలు నిర్మించాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. దీంతో ప్రతి రోజు మారుమూల గ్రామాల నుంచి రాకపోకలకు నానా అవస్థ పడుతున్నారు. వేళకు బస్సుల్లేక.. తరగతులు నష్టపోతున్నారు. సాయంత్రం ఇంటికి చేరేసరికి చీకటి పడుతుండటంతో బాలికల తల్లిదండ్రుల నిత్యం ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని ఆదర్శ పాఠశాలల పరిస్థితి ఇది.**

**- న్యూస్‌టుడే, కోడేరు**

| | |
|---|---|
| ఆదర్శ పాఠశాలల్లో అధ్యాపకుల పోస్టులు | 140 |
| ఖాళీలు | 15 |
| మొత్తం సీట్లు | 5,740 |
| చేరిన విద్యార్థులు | 4,665 |

ఉమ్మడి జిల్లాలో అయిదేళ్లుగా కోడేరు, కొత్తకోట, ధన్‌వాడ, కోస్గి, వెల్దండ, ఖిల్లాఘనపూర్, పెబ్బేరు, గండీడ్‌లో మొదటి విడత ఆదర్శ పాఠశాలలు మంజూరు చేశారు. వాటిలో 6 నుంచి 10వ తరగతి వరకు, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి కళాశాల విద్యార్థులకు విద్యను అందిస్తున్నారు. పాఠశాలల మంజూరు సమయంలో ప్రతి పాఠశాలకు రూ. 10 కోట్లు వెచ్చించి నాణ్యమైన విద్యను అందిస్తామని ప్రభుత్వం చెప్పింది. ఆదర్శ పాఠశాల లక్ష్యం కూడా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించాలన్నదే. అక్కడే వసతిగృహాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా.. ఎక్కడా ఏర్పాటు లేదు. అయిదేళ్లుగా ఆదర్శ పాఠశాలలు సమస్యలతోనే సతమతమవుతున్నాయి.

### తాత్కాలిక అధ్యాపకులే..

ప్రతి పాఠశాలకు 19 మంది అధ్యాపకులు, ఒక ప్రిన్సిపల్ పోస్టులు మంజూరు చేశారు. వీటిలో అన్ని పోస్టులకు అధ్యాపకులను నియమించలేదు. ఏటా తాత్కాలిక అధ్యాపకులను తీసుకోవాలంటూ ప్రిన్సిపాళ్లకు విద్యాశాఖ ఆదేశిస్తుండడంతో కొందరిని తీసుకున్నా వచ్చే ఏడాది వరకు ఉండడంలేదు. వేతనాలు కూడా సరిగా ఇవ్వడం లేదంటూ పలువురు బోధకులు మధ్యలోనే మానేస్తున్నారు. దీంతో సబ్జెక్టులకు అధ్యాపకులు లేక ఉన్నవారిపై ఒత్తిడి పెరుగుతోంది.



కోడేరు ఆదర్శ పాఠశాల

### కేవలం ఇంటర్ విద్యార్థినులకు మాత్రమే..

ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎనిమిది పాఠశాలలు ఉండగా.. కేవలం ఇంటర్‌మీడియెట్ బాలికలకు మాత్రమే రెండేళ్ల కిందట వసతిగృహాలు ఏర్పాటు చేశారు. 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న బాల, బాలికలకు, ఇంటర్‌మీడియెట్ బాలురకు వసతి గృహాలు లేవు. ప్రతి రోజు మండలంలోని వివిధ గ్రామాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు.



పాఠశాలకు ఆటోలో వస్తున్న కోడేరు మండలం పసుపుల విద్యార్థులు

### నిత్యం ఇబ్బందులే..



ఇంటర్ విద్యార్థినులకు మాత్రమే వసతి గృహం ఏర్పాటు చేశారు. మొదట్లో ప్రతి ఒక్కరికి వసతి ఏర్పాటు ఉంటుందని, కార్పొరేట్ విద్య అందిస్తామని చెప్పారు. అసలు సబ్జెక్టుకు సరిపడా అధ్యాపకులు లేరు. కొన్నిసార్లు తాత్కాలిక అధ్యాపకులను తీసుకొన్నా వారు ప్రత్యేక శ్రద్ధ చూపడంలేదు. వారి సబ్జెక్టు చెప్పుకొని వెళ్తున్నారు. ఇలా చేస్తే ఎలా ఫలితాలు వస్తాం.

**- నిరోష, 10వ తరగతి, కోడేరు ఆదర్శ పాఠశాల (ఎత్తం)**

### ప్రతి రోజు బస్సుల కోసం



మాది నాగులపల్లి. కోడేరు ఆదర్శ పాఠశాలలో చదువుతున్నా. వసతిగృహ సౌకర్యం లేక పోవడంతో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం 14 కిలో మీటర్లు వచ్చి పోతున్నా. ఒక్కోసారి బస్సులు సాయంత్రం ఆలస్యం కావడంతో రాత్రి 8, 9 గంటల సమయంలో ఇంటికి చేరుతున్నాం. చదువుకునేందుకు సమయం దొరకడం లేదు.

**- నాగమణి, 9వ తరగతి**

### సమస్యలను పరిశీలిస్తాం..

ఆదర్శ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిశీలిస్తాం. గతంలో కూడా వెళ్లాం. అధ్యాపకులను తాత్కాలిక పద్ధతిన నియమించుకోవాలని సూచించాం. పాఠశాల విద్యార్థులకు వసతిగృహం సమస్య రాష్ట్ర వ్యాప్తంగా ఉంది. ఇది ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయం. జిల్లా అధికారుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు పోతాం.

**- జనార్దన్‌రావు, డీఈవో, నాగర్‌కర్నూల్**

### రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం..



నిత్యం గ్రామాల నుంచి వచ్చిపోవడానికి ఇబ్బందులు పడుతున్నాం. మా మండలంఓ అసలే బస్సుల సమస్య తీవ్రంగా ఉంది. దీనికి తోడు కోడేరులో పాఠశాల దూరంగా ఉంది. బస్సుకు వచ్చినా అంతదూరం నడుచుకుంటూ వెళ్లేసరికి సమయం మించిపోతోంది. ఇక్కడ అన్నీ సమస్యలే. పసుపుల గ్రామం నుంచి ప్రతి రోజు రెండు ఆటోల్లో విద్యార్థులం వచ్చి పోతున్నాం. వసతిగృహం ఏర్పాటు చేస్తే సమస్య ఉండదు.

**- ప్రశాంత్, 10వ తరగతి, కోడేరు ఆదర్శ పాఠశాల**

### సరైన విద్య అందడం లేదు..



మా పాఠశాలలో ఆరు అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒక పాఠశాలలో 820 మంది విద్యార్థులం ఉన్నాం. 19 మంది అధ్యాపకుల పోస్టులు మంజూరు చేసినా అవే చాలవు. వాటిలో కూడా ఖాళీలు ఉండటంతో మాకు సరైన విద్య అందడం లేదు. తాత్కాలిక అధ్యాపకులను తీసుకొంటుండటంతో ఏటా కొత్త వారు వచ్చిపోతున్నారు.

**- మన్సూర్, 10వ తరగతి, కోడేరు ఆదర్శ పాఠశాల (జనుంపల్లి)**

# వ్యాధుల రహిత తెలంగాణగా మారాలి

## రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డా.లక్ష్మారెడ్డి



హేమాజిపూర్‌లో విద్యార్థినికి రుబెల్లా టీకా ఇస్తున్న మంత్రి డా.లక్ష్మారెడ్డి

**బాలానగర్, న్యూస్‌టుడే :** తెలంగాణ వ్యాధుల రహిత రాష్ట్రంగా మారాలని... దీనికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డా. లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం బాలానగర్ మండలం హేమాజిపూర్ గ్రామంలో పర్యటించిన ఆయన డీఎంహెచ్‌వో డా. హరిశ్చంద్రారెడ్డి, జిల్లా మలేరియా అధికారి డా. శశికాంత్‌రెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఎంఆర్ టీకా కార్యక్రమం చేపట్టిందని, రాష్ట్రంలో 9 నెలల చిన్నారి నుంచి 15 ఏళ్లలోపు వయసుగల సుమారు 90 లక్షల మందికి మీజిల్స్, రుబెల్లా టీకాలను వేస్తున్నట్లు తెలిపారు. 5 వారాల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో వందశాతం పూర్తిచేయాలనే లక్ష్యంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కృషిచేస్తోందన్నారు. జిల్లాలో 15 ఏళ్లలోపు పిల్లలు 4.15 లక్షల మంది ఉన్నారని, శుక్రవారం వరకు 20 శాతం మందికి రుబెల్లా టీకాలు వేశామని తెలిపారు. ఇప్పటి వరకు ఎక్కడా దుష్ప్రభావాలు తలెత్తలేదని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులతో పాటు, గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. టీకాలపై వస్తున్న అపోహలను వదలి తట్టు తదితర ప్రాణాంతక వ్యాధుల నుంచి తమ పిల్లలను రక్షించుకునేందుకు తల్లిదండ్రులు విధిగా ఎంఆర్ టీకా ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# క్షణికావేశంలో నేరాలు చేయొద్దు

## నాగర్‌కర్నూల్ సివిల్ జడ్జి శ్రీనివాస్‌రెడ్డి

**కందనూలు, న్యూస్‌టుడే :** క్షణికావేశంతో నేరాలు చేసి, జైలు జీవితం గడపొద్దని నాగర్‌కర్నూల్ న్యాయస్థానం సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్‌లోని ఉప కారాగారంలో ఖైదీలకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. నేరస్థులుగా మారితే తమ కుటుంబాలకు దూరంగా జీవితాన్ని గడపాల్సి వస్తుందన్నారు. నేరం చేసేముందుకు ఓ సారి భార్యాపిల్లలు, తల్లిదండ్రులు, ఆర్థిక పరిస్థితిని ఆలోచించాలన్నారు. ఖైదీలో మానసిక పరివర్తన తీసుకురావడానికి న్యాయవిజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో న్యాయవాదులు బాబూపియర్స్, శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

## అటవీశాఖ బీట్ అధికారుల పోస్టులకు శిక్షణ

**పాలమూరు, న్యూస్‌టుడే :** టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, సెక్షన్, రేంజి ఆఫీసర్ పోస్టులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ అధికారి విద్యాసాగర్ శనివారం తెలిపారు. ఆసక్తి కలిగిన బీసీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాలకు చెందిన అభ్యర్థులు ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు తమ దరఖాస్తులను www.tsbc-studycircles.cgg.gov.in వెబ్‌సైట్‌కు అంతర్జాలం ద్వారా పంపాలన్నారు.

## నేడు అన్ని కులాల వారికి ఉచిత రిజిస్ట్రేషన్



**వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే :** ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో అన్ని కులాలకు చెందిన అవివాహితులైన యువతీ, యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించింది. దీని ద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతరమవుతుంది. ఆసక్తి గల యువతీ, యువకులు వారి తల్లిదండ్రులు వధూవరుల వివరాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడంతోపాటు సందేహాల నివృత్తికి ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ దిగువ చిరునామాలో సంప్రదించగలరు. రిజిస్ట్రేషన్ చేసుకునే వధూవరులు ఏదైనా గుర్తింపు కార్డును తీసుకురావడం తప్పనిసరి.

**చిరునామా :** ఈనాడు ప్రాంతీయ కార్యాలయం, డోర్ నం.1-6-72/6, టీఎన్జీవోస్ కార్యాలయం ఎదురుగా, తెలంగాణ చౌరస్తా, మహబూబ్‌నగర్. ఫోన్ నం.8008551130.

ఈనాడు పెళ్ళిపందిరి.నెట్
శీఘ్రమేవ కల్యాణప్రాప్తిరస్తు

- వరుడు లేదా వధువుకు సంబంధించిన కార్డు సైజు ఫొటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు, సమాచారం కోరువారికి నిర్ణీత రుసుంతో ప్యాకేజీలు లభ్యమవుతాయి.

# సస్యరక్షణ చర్యలతోనే దిగుబడులు

**బిజినేపల్లి, న్యూస్‌టుడే :** సస్య రక్షణ చర్యలతోనే పంటల దిగుబడి పెరుగుతుందని రాజేంద్రనగర్‌లోని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన రావెప్ విద్యార్థులు రైతులకు సూచించారు. శనివారం బిజినేపల్లి మండలం పాలెం గ్రామంలోని రైతులకు పత్తి పంటలో తొలిదశలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుఊత పత్తి పంటను ప్రస్తుతం రసం పీల్చే పురుగు, గులాబీ రంగు పురుగు, పచ్చదోమ, తెల్లదోమలు ఆశిస్తున్నాయని వివరించారు. వీటిని రసాయన, సేంద్రియ ఎరువులను వినియోగిస్తూ నిర్మూలించే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రావెప్ విద్యార్థులు లావణ్య, సోనల్, లత, సౌజన్య, గీర్వాణీ, సుష్మ, రైతులు నాగన్నగౌడు, శివకుమార్, వెంకటయ్య, కుర్మయ్య, జగపతిరావు, లోకేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పిస్తున్న రావెప్ విద్యార్థులు

# విధులు సరిగ్గా నిర్వహించకుంటే ఉపేక్షించేది లేదు

## వైద్య కళాశాలకు త్వరలో పూర్తిస్థాయి సంచాలకుడి నియామకం ● డీఎంఈ డా.రమేశ్‌రెడ్డి వెల్లడి

**వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే :** వైద్య కళాశాలతోపాటు జనరల్ ఆస్పత్రిలో వైద్యులు సరిగ్గా విధులు నిర్వహించకపోతే ఉపేక్షించబోమని వైద్య విద్య సంచాలకులు (డీఎంఈ) డా.రమేశ్ రెడ్డి అన్నారు. శనివారం జనరల్ ఆస్పత్రి తోపాటు ప్రభుత్వ వైద్య కళాశాలను ఆయన పరిశీలించారు. సరిగ్గా విధులు నిర్వహించని ఆచార్యులు, వైద్యుల వివరాలను తనకు పంపించాలని ఆదేశించానన్నారు. తిరిగి వారు వచ్చి చక్కగా పని చేస్తే అనుమతిస్తామని, లేదంటే కఠిన చర్యలకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ వైద్య కళాశాలకు పూర్తిస్థాయిలో సంచాలకుడి నియామకానికి చర్యలు చేపట్టామని, త్వరలోనే కొత్త సంచాలకుడు వస్తారని అన్నారు. వైద్య కళాశాల పరిధిలో పని చేసే పొరుగు సేవల సిబ్బందికి వేతనాలు ఇచ్చామని, జనరల్ ఆస్పత్రిలో పని చేసేవారికి కొంత సమస్య ఉండడంతో ఇవ్వలేదని, వెంటనే నిధులు విడుదల చేస్తామని చెప్పారు. జిల్లా ఆస్పత్రి నుంచి జనరల్ ఆస్పత్రిగా మారిన నేపథ్యంలో సిబ్బంది కొరత, ఇతర సమస్యలు ఉండడం సహజమని అన్నారు. అయిదు సంవత్సరాలలోపు పూర్తిస్థాయిలో ఆస్పత్రిలో వసతులు కల్పిస్తామని చెప్పారు. వైద్య కళాశాల, జనరల్ ఆస్పత్రిలో పని చేసేందుకు సహాయ ఆచార్యుల నియామక ప్రక్రియను నెల రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. జనరల్ ఆస్పత్రికి కేటాయించిన సీనియర్ రెసిడెంట్‌లకు డిప్యుటేషన్ ఇవ్వబోమని, ఇక్కడే పని చేయాలని చెప్పారు. ఎనిమిది నెలలు జనరల్ ఆస్పత్రిలో పని చేసిన అనంతరం జిల్లా, ఏరియా, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేసేందుకు నాలుగు నెలలు పంపిస్తామని అన్నారు. వైద్య సేవలు మెరుగు పడటంతో ఆస్పత్రుల్లో రోగుల సంఖ్య పెరిగిందని, దానికి తగినట్లుగా వసతులు కల్పిస్తామని చెప్పారు. కేసీఆర్ కిట్టు అమలు చేసిన తర్వాత కాన్పులు పెరిగాయని, ఈ నేపథ్యంలో ఆస్పత్రిలో ఎంఐసీయూ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ట్రామా కేంద్రం కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతకంటే ముందు సీనియర్ రెసిడెంట్‌లతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాలను పరిశీలించారు. ఎదిర గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మాణంలో ఉన్న కళాశాల భవన పనులను పరిశీలించారు. జనరల్ ఆస్పత్రి, ప్రభుత్వ వైద్య కళాశాలలో సమస్యలపై ప్రభుత్వ వైద్యుల సంఘం నాయకులు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో జనరల్ ఆస్పత్రి పర్యవేక్షకులు డా..రాంకిషన్, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సునందిని, ఆర్ఎంవో డా.శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.



వైద్య కళాశాలలో ప్రయోగశాలను పరిశీలిస్తున్న డీఎంఈ డా.రమేశ్‌రెడ్డి, చిత్రంలో జనరల్ ఆస్పత్రి అధికారులు



శ్రీధర్‌ను సన్మానిస్తున్న రాజేశ్వర్‌గౌడ్ తదితరులు

# గ్రంథాలయాలను ఆధునికీకరిస్తాం

## సంస్థ రాష్ట్ర ఛైర్మన్ ఆయాచితం శ్రీధర్

**మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే :** ఉమ్మడి జిల్లాలోని గ్రంథాలయాలను ఆధునికీకరించేందుకు కృషి చేయనున్నట్లు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఆయాచితం శ్రీధర్ వెల్లడించారు. శనివారం మహబూబ్‌నగర్‌లోని కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బి.రాజేశ్వర్‌గౌడ్, గ్రంథాలయ కార్యదర్శి మనోజ్‌కుమార్‌లు పూలబొకేలతో స్వాగతం పలికారు. అనంతరం గ్రంథాలయంలో పాఠకులను పలుకరించారు. అక్కడున్న పుస్తకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో ఆయాచితం శ్రీధర్ మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో కూడా సొంత భవనాలను నిర్మించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. మహబూబ్‌నగర్‌లో రాంనగర్‌లోని పాత గ్రంథాలయ ప్రాంతంలో కొత్త భవన నిర్మాణం కోసం కోల్‌కతాలోని శ్రీరాజారాంమోహన్‌రాయ్ ఫౌండేషన్ నుంచి రూ.52 లక్షల నిధులు మంజూరయ్యాయని చెప్పారు. వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాలలో కొత్త భవనాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బి.రాజేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గ్రామీణ గ్రంథాలయాలను బలోపేతం చేయనున్నట్లు వెల్లడించారు. రాంనగర్‌లో కొత్త గ్రంథాలయం నిర్మాణానికి నిధులు మంజూరు కావడంపట్ల సంతోషం వ్యక్తపరిచారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగులు జయశ్రీ, యాదయ్య, మహేశ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజేశ్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పాలమూరు-రంగారెడ్డి నిర్మాణంలో ఇష్టారాజ్యం

- అంచనాలు లేకుండా ప్రాజెక్టును ఎలా నిర్మిస్తారు?
- రాష్ట్ర విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌వి తప్పుడు నివేదికలు
- భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం జనార్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న నాగం జనార్ధన్‌రెడ్డి, చిత్రంలో భాజపా నాయకులు

**పాలమూరు, న్యూస్‌టుడే :** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం తన ఇష్టం వచ్చినట్లు నిర్మిస్తోందని భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడు నాగం జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు. శనివారం మహబూబ్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని 2015-16లో రూ.35,200 కోట్లతో అంచనాలను ఆమోదించి ఈ పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. పంపింగ్ స్టేషన్లకు మొదట కేటాయించిన బడ్జెట్‌కు అదనంగా టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారని, అందులో ఎక్కువ మొత్తంలో అవినీతి జరుగుతోందన్నారు. మొదట ఈ పథకాన్ని నిర్మించడానికి ప్రణాళికలను రూపొందించి, ఎంత ఖర్చు అవుతుందో అంచనాలు వేసి దీనిని నిర్మించడానికి చర్యలు చేపట్టారు. కాని ఇప్పుడు పాలకులు మాట మారుస్తున్నారని ఆరోపించారు. అంచనాలు లేకుండా, డీపీఆర్ అనుమతి లేకుండా ప్రాజెక్టును ఎలా నిర్మిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కేటాయించిన మొత్తం కంటే ఎక్కువ కోట్ చేసి టెండర్లను పిలిచి గుత్తేదారులకు ఇష్టం వచ్చినట్లు అనుమతులు ఇస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ప్రశ్నించడానికి అవకాశం లేకుండా పోలీసు చట్టాన్ని అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ చట్టాలకు, పోలీసులకు తాను భయపడేది లేదన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా సీఎం పాలన సాగిస్తున్నారని, ఇది దోపిడీ రాజ్యమా, దొంగల రాజ్యమా, పోలీసుల రాజ్యమా అని ఆయన ప్రశ్నించారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పాలనలో రూ.25, రూ.50 కోట్ల అవినీతి జరిగితేనే తాము శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీసేవారమని, కాని ఇప్పుడు వేల కోట్ల అవినీతి జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సీఎంకు తప్పుడు నివేదికలను ఇస్తున్నారని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి పథకంలో జరుగుతున్న అవినీతిపై ఉద్యమాలకు సిద్ధమవుతామని, అవినీతికి సంబంధించిన అన్ని విషయాలపై తాడో పేడో తేల్చుకుంటానని చెప్పారు. సమావేశంలో భాజపా జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి, నాయకులు పడాకుల సత్యం, కాశన్న, రాజేందర్‌రెడ్డి, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.





## సార్వత్రిక డిగ్రీ, పీజీల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు

**వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే :** అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాయంలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 24లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రాంతీయ అధ్యయన కేంద్రం సహాయ సంచాలకులు కనకదుర్గ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు సమీప ఆన్‌లైన్ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు www.braou.ac.inలో పరిశీలించాలని పేర్కొన్నారు.

## ఇద్దరు గురుకుల ప్రిన్సిపాళ్లకు స్థానచలనం?

**మహబూబ్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాలల్లో ప్రిన్సిపాళ్లుగా పని చేస్తున్న ఇద్దరిని బదిలీ చేసేందుకు మైనారిటీ రాష్ట్ర డైరెక్టర్ కార్యాలయం నిర్ణయించినట్లు సమాచారం. త్వరలో వారిద్దరిని ఇతర గురుకులాలకు బదిలీ చేయనున్నారు. అలాగే జడ్చర్ల (నాగసాల) బాలుర మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌గా ఉన్న రషీద్ ఆంధ్ర క్యాడర్ కావడంతో అక్కడ ఉద్యోగ విరమణ వయస్సు 60 ఏళ్లు ఉండటంతో ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోయినట్లు అధికారులు తెలిపారు.

● పోలీస్‌స్టేషన్ మెట్లెక్కని నాగిరెడ్డిపల్లి
● మద్యనిషేధం.. అందరికీ సమన్యాయం
● సమష్టిగా నిర్ణయాలు

ఆ ఊరి జనాలు పంతాలు, పట్టింపులకు తావివ్వరు.. గొడవలంటే వాళ్లకు గిట్టదు. ఎలాంటి సమస్య ఎదురైనా సమష్టిగా తమలో తామే పరిష్కరించుకుంటారు. అలా నెలలు కాదు.. సంవత్సరాలు కాదు.. అయిదేళ్లుగా ఆ గ్రామ ప్రజలు పోలీస్‌స్టేషన్ మెట్లెక్కలేదు. ఆ గ్రామానికి చెందిన ఒక్కరిపై కూడా పోలీస్‌స్టేషన్‌లో ఎలాంటి కేసు నమోదు కాకపోవడం గమనార్హం. ప్రస్తుత ఆధునిక యుగంలోనూ అలాంటి గ్రామాలున్నాయంటే నమ్మశక్యం కాదు. కాని అలాంటి గ్రామం ఒకటి ఉందంటే నమ్మాలి. పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కని ఆ గ్రామమే ఊట్కూరు మండలం కొల్లూరు పంచాయతీ పరిధిలోని నాగిరెడ్డిపల్లి.

– న్యూస్‌టుడే, నారాయణపేట, ఊట్కూరు

ఊట్కూరు మండలం కొల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని నాగిరెడ్డిపల్లిలో సుమారు ఎనిమిదొందల జనాభా ఉంటారు. 150కి పైగా కుటుంబాలున్నాయి. వివిధ కులాల వాళ్లు ఉన్నారు. కాని ఎప్పుడూ ఎలాంటి గొడవలకు, ఘర్షణలకు దిగకుండా కలిసికట్టుగా జీవిస్తున్నారు. అనుకోని విధంగా ఏదైనా సమస్య వచ్చినప్పుడు గ్రామస్థులు ఒక చోట కూర్చుని పరిష్కారం కనుక్కుంటారు. గ్రామ పెద్దలు సమావేశమై అందరికీ ఆమోదమైన పరిష్కారాన్ని చూపుతారు. వ్యక్తుల మధ్య వివాదాలు ఏర్పడినప్పుడు సంయమనం పాటిస్తుంటారు. చిన్న చిన్న తగాదాలు, భూవివాదాలు మొదలైనా వాటికి పెద్దమనుషుల సమక్షంలోనే నిర్ణయాలు తీసుకొని సమన్యాయం చేస్తుండటంతో పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదులు వెళ్లడం లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆ గ్రామంలో వివాదాలే ఉండవు. ఇలా అయిదేళ్ల కాలంలో ఆ గ్రామంలో గొడవ జరిగిందని న్యాయం చేయాలని పోలీస్‌స్టేషన్ మెట్లు ఇంతవరకు ఎక్కలేదని, ఆ గ్రామం పేరిట ఒక్క కేసు నమోదు కాలేదని స్టేషన్‌లో ఉన్న రికార్డులే చెబుతున్నాయి.



# నేరం.. ఆ ఊరికి దూరం



కొల్లూరు పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామం

| | |
|---|---|
| జనాభా | 800 |
| కుటుంబాలు | 150కి పైగా |
| కేసులు | 0 |
| ఫిర్యాదులు | 0 |

మద్యనిషేధంతో పునాది : అన్ని తగాదాలకు మద్యమే ప్రధానమని గుర్తించిన ఆ గ్రామ పెద్దలు హన్మంత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, తిమ్మప్ప, బస్వారెడ్డి, ఆశోక్‌గౌడ్, నర్సింగప్ప అయిదేళ్ల కిందట గ్రామంలో మద్యాన్ని నిషేధించారు. అంతకు ముందు గ్రామంలో ఒక బెల్టు దుకాణం ఉండగా గ్రామపెద్దలంతా నిర్ణయం తీసుకొని మూయించారు. దాంతో సగానికిపైగా గొడవలకు ఆస్కారమే లేకుండా పోయిందని గ్రామపెద్దలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటి వరకు గ్రామంలో తాము చెప్పిన మాటను కాదని ఎదురు చెప్పేవాళ్లు కూడా లేరని, అలాగని ఎవరికి అన్యాయం చేయడం లేదని, చిన్న చిన్న గొడవలు జరిగినప్పుడు ఇరువర్గాలకు న్యాయం జరిగేలా పరిష్కారం చూపుతామని వారు చెబుతున్నారు. భవిష్యత్తులోనూ ఐకమత్యాన్ని ఇలాగే చాటేందుకు కృషి చేస్తామని, పోలీస్‌స్టేషన్ మెట్లు ఎక్కనివ్వమని ఆ గ్రామ పెద్దలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.




**అందరం కలిసి కట్టుగా ఉంటాం..:** గ్రామంలో అందరం ఒకే మాటపై నిలబడతాం. గొడవలు జరిగితే కలిసి మెలిసి ఉండాలని చెబుతుంటాం. ఒక వేళ అలాంటివేమైనా జరిగినా పెద్దలంతా కూర్చొని న్యాయం చేస్తాం. ఇప్పటి వరకు ఎలాంటి వివాదాలు, గొడవలతో మా గ్రామం నుంచి ఎవరూ పోలీస్‌స్టేషన్‌కు పోలేదు. - హన్మంత్‌గౌడ్, గ్రామ పెద్ద



**గర్వంగా ఉంది..:** అయిదేళ్లుగా ఒక్క కేసు లేని గ్రామం నా పంచాయతీ పరిధిలో ఉండటం గర్వంగా ఉంది. గ్రామంలో అందరూ కలిసి సమష్టి నిర్ణయాలు తీసుకుంటారు. గ్రామ పెద్దలకు అందరూ విలువ ఇస్తారు. నేను సర్పంచిగా ఎన్నికైనప్పటి నుంచి ఆ గ్రామంలో ఒక్క గొడవ జరిగిందని మాట వినలేదు. - సరోజ నంబప్ప, కొల్లూరు సర్పంచి



**ఒక్క కేసు నమోదు కాలేదు..:** నాగిరెడ్డిపల్లి నేను విధుల్లో చేరిన సమయం నుంచి ఒక్క గొడవ జరిగిందని ఫోన్ రాలేదు. పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తే అయిదేళ్లుగా ఆ గ్రామానికి సంబంధించి ఒక్క కేసు నమోదు కాలేదు. చట్ట పరిధికి లోబడి గ్రామస్థులు సమస్యలను తమలో తాము పరిష్కరించుకోవడం అభినందనీయం. ఇలాంటి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నతాధికారుల అనుమతితో గ్రామంలో చట్టాలపై అవగాహన కల్పిస్తా. - విజయకుమార్, ఎస్ఐ, ఊట్కూరు



● జాతీయ స్థాయి ప్రతిభా అన్వేషణ
● ఆన్‌లైన్‌లోనే పరీక్ష
● ఎంపికైతే రాష్ట్రపతి చేతుల మీదుగా బహుమతి

సైన్స్‌పై ఆసక్తిని పెంచి పాఠశాల, కళాశాల స్థాయిలోని విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగు పర్చేందుకు 'జాతీయ స్థాయి ప్రతిభా అన్వేషణ పరీక్ష విద్యార్థి విజన్ మంథన్ 2017-18' ఎంతో ఉపయోగ పడనుంది. విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రంపై మక్కువ కలిగించి అంతర్జాతీయ స్థాయిలో దేశ సంస్కృతి, నవీన పోకడలపై చైతన్యం చేయడం, ఉన్నత స్థాయిలో ప్రయోగాల ద్వారా బోధన సహాయకులచే విద్యార్థి విజ్ఞానశాస్త్ర మేధస్సును పెంపొందించేందుకు దీన్ని రూపొందించారు.

– న్యూస్‌టుడే, మరికల్



ప్రయోగాలు చేస్తున్న విద్యార్థులు

# సృజనకు ప్రేరణ

## ఎంపికలు ఇలా..

పాఠశాల, జిల్లా, రాష్ట్ర, జోనల్, జాతీయ స్థాయిలో తరగతుల వారీగా విద్యార్థులను ఎంపిక చేస్తారు. తెలుగు, హిందీ, ఆంగ్ల మాధ్యమాల్లో అంటే విద్యార్థులకు నచ్చిన భాషలో పరీక్షలు రాసే అవకాశం ఉంది. పరీక్ష విధానం అంతా అంతర్జాలం ద్వారానే నిర్వహిస్తారు. దీనికి విద్యార్థి ల్యాప్‌టాప్, ట్యాబ్ , స్మార్ట్‌ఫోన్ ఇందులో దేన్నైనా ఉపయోగించుకోవచ్చు. సీనియర్, జూనియర్ విభాగాల్లో పరీక్షలు ఉంటాయి. సీనియర్ విభాగంలో తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం వరకు, జూనియర్ విభాగంలో ఆరో తరగతి నుంచి 8వ తరగతి విద్యార్థులు ఈ పరీక్షకు అర్హులు. పరీక్షలు పూర్తిగా ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. మొత్తం 100 ప్రశ్నలు, ప్రతి ప్రశ్నకు రెండు మార్కుల చొప్పున మొత్తం 200 మార్కులు ఉండగా రెండు గంటల సమయంలో పరీక్ష నిర్వహిస్తారు. పరీక్షలు పాఠశాల, జిల్లా, రాష్ట్ర, జోనల్, జాతీయ స్థాయిలో చేపడతారు. ఈ పరీక్షలు ఎన్‌సీఈఆర్టీ వారు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ సౌజన్యంతో భారత ప్రభుత్వ సైన్స్ టెక్నాలజీ విభాగానికి చెందిన వారు పరీక్షలు నిర్వహిస్తారు.




ఎన్‌సీఈఆర్టీ, సీబీఎస్ఈ, డీఎస్టీ, విజ్ఞాన్ ప్రసారం, విజ్ఞాన భారతి సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ప్రతిభా అన్వేషణ పరీక్ష విద్యార్థి విజ్ఞాన్ మంథన్ 2017-18 అతిపెద్ద విజ్ఞాన శాస్త్ర పోటీ పరీక్షలు నిర్వహిస్తారు. పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి విద్యార్థులకు విజ్ఞానశాస్త్రంపై నూతన పోకడలపై ఆసక్తి కల్పించేందుకు గాను ప్రేరణ కలిగించేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

**రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం..:** విద్యార్థి వ్యక్తిగతంగా చేసుకోకూడదు. విజ్ఞానశాస్త్రంపై ఆసక్తి ఉండి ఆన్‌లైన్‌లో పరీక్ష రాసే ప్రతిభావంతులైన విద్యార్థుల పేర్లను పాఠశాలలోని సైన్స్ ఉపాధ్యాయుడు, ప్రధాన ఉపాధ్యాయులు డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.వీవీఎం.ఓఆర్‌జీ.ఇన్‌లోకి వెళ్లి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి. గడువు 20.09.2017 వరకు ప్రకటించారు.

## పరీక్షలు రాయడానికి సిలబస్

విజ్ఞానశాస్త్రం, గణితశాస్త్రాలకు సంబంధించిన పుస్తకాలు ఉపయోగపడతాయి. భారతదేశం సైన్స్‌లో భాగస్వామ్యం, శాస్త్రవేత్తలైన డా.హోమీజే బాబ , డా.విక్రమ్ సారాబాయ్ జీవిత కథలు తెలిసి ఉండాలి. విజ్ఞాన తర్కశాస్త్రం, పరిశోధనాత్మకమైన విషయాలు, జనరల్ నాలెడ్జి విషయాలపై అవగాహన పెంచుకోవాలని నిష్ణాతులైన సైన్స్ ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. వీటి నుంచే ఎక్కువగా ప్రశ్నలు ఇస్తారు.

● జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులందరికీ రాష్ట్రపతి చేతుల మీదుగా బహుమతి అందజేయడం అలాగే ఉన్నత చదువులు పూర్తయ్యే వరకు ఆర్థిక సాయం ఇచ్చి తోడ్పాటును అందిస్తారు. అలాగే పరిశోధన సంస్థ సందర్శనం ఉంటుంది.

## ఉపయోగాలు ఇవీ..

ఈ పరీక్షల విధానం ద్వారా విద్యార్థికి విజ్ఞానశాస్త్రంపై అవగాహన ఏర్పడటమే కాకుండా కొత్త ప్రయోగాలతో నూతన ఆవిష్కరణాలు చేయడానికి వీలుంటుంది. చిన్నప్పటి నుంచి ఆన్‌లైన్‌లో పరీక్షలు రాయడంతో భవిష్యత్తులో ఉన్నత చదువుల కోసం, ఉద్యోగాల కోసం జరిగే ఆన్‌లైన్ పరీక్ష విధానం గురించి పరీక్షలు రాసే విద్యార్థులకు అందరికీ సులువుగా మారుంతుంది..

## సద్వినియోగం చేసుకోవాలి..

సైన్స్‌పై విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు జాతీయ స్థాయి ప్రతిభాన్వేషణ పరీక్ష విద్యార్థి విజన్ మంథన్ -2017 చాలా ఉపయోగపడుతుంది. పాఠశాల స్థాయిలోని 6 నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుకుంటున్న విద్యార్థులు అర్హులే. ప్రతి విద్యార్థి చదువుకుంటున్న పాఠశాల నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వెబ్ సైట్‌లో అంతర్జాలంలో సైన్స్ ఉపాధ్యాయుడి ద్వారా పేర్లను నమోదు చేసుకోవాలి. దీనికి సంబంధించి ఆన్‌లైన్‌లో పరీక్షలు రాయాల్సి ఉంటుంది. మూడు భాషలు తెలుగు, హిందీ, ఆంగ్లంలో ఉంటాయి. ఏభాషలోనైన పరీక్షలు రాయవచ్చు. పాఠశాల, జిల్లా, రాష్ట్ర, జోనల్, జాతీయ స్థాయిలో పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన వారికి రాష్ట్రపతి చేతుల మీదుగా బహుమతి ప్రదానం ఉంటుంది. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

*- శరత్‌కృష్ణ, జిల్లా సైన్స్ అధికారి, మహబూబ్‌నగర్*

పశుపోషణ భారంగా మారి పశుసంపద తరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఓ రైతు ఉద్యోగం వదిలి రెండు ఆవులతో అన్నపూర్ణ గోశాల ప్రారంభించి ప్రస్తుతం 80 ఆవుల మందతో గోశాల నిర్వహిస్తున్నారు. ఏటా రూ.లక్ష పెట్టుబడి పెట్టి ఎలాంటి పాల విక్రయం లేకుండానే ఆవులకు జన్మించిన దూడలు మాత్రమే విక్రయిస్తూ ఏటా రూ.4 లక్షల ఆదాయం ఆర్జిస్తున్నారు. వీటిలో రూ.లక్ష పెట్టుబడి పోను రూ.3 లక్షలు మిగులుతోంది. దేశీయ ఆవుల పోషణలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ రైతు అవార్డు అందుకొని పలువురు రైతులకు ఆదర్శంగా నిలిచారు. దామరగిద్ద మండలం చాకలివానిపల్లి రైతు శివవీరారెడ్డి .. పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా పనిచేసి 6 ఏళ్ల కిందట స్వచ్ఛందంగా పదవిని వదులుకొని దేశీయ ఆవుల పెంపకంపై దృష్టిసారించి ఆదాయం ఆర్జిస్తున్నారు.. దీంతో ఆవుల నుంచి వచ్చే సేంద్రియ ఎరువులను ఉపయోగించి మామిడితోటకు వేయడంతో తోట నుంచి ఏటా రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల ఆదాయం సమకూరుతోంది.

– న్యూస్‌టుడే, దామరగిద్ద



సన్మానం అందుకుంటున్న శివ వీరారెడ్డి దంపతులు






గోశాల వద్ద ఆవుల మంద

● కోడె దూడల విక్రయంతో రూ.లక్షల ఆర్జన
● లాభదాయకంగా గోవుల సంరక్షణ
● రెండు ఆవులతో 80కి చేరిన మంద
● ఏటా దూడల నుంచి రూ. 3 లక్షలు, పంట నుంచి రూ.4 లక్షలు లాభాలు

# ఆలనా.. పాలనతో ఆదాయం

ఆరేళ్ల కిందట రెండు ఆవులతో ప్రారంభించిన ఆవుల పెంపకం ప్రస్తుతం 80కి చేరింది. ఏటా ఆవులకు పుట్టిన కోడెలను మాత్రమే విక్రయిస్తున్నారు. ఆవు పాలు పుట్టిన దూడలకే వదులుతున్నారు. రెండు ఆవులతో ఏటా పుట్టిన మగ దూడలు(కోడెలు) పెద్దవి అయ్యాక విక్రయించటం.. ఆడ దూడలు అలాగే పోషించటం.. అలాగే కబేళాల వద్ద ఉన్న ఆవులు కొనుగోలు చేయటంతో ఏటా ఆవుల సంఖ్య పెరుగుతూ ప్రస్తుతం 80కి చేరింది.

**పశుగ్రాసం కోసం..:** పొలం వద్దనే ఆవులకు పెద్ద షెడ్డు ఏర్పాటు చేశారు. అక్కడే ఉండేందుకు ఓ గది నిర్మించుకున్నారు. తనతో పాటు ఆవుల సంరక్షణకు ఇద్దరు కాపరులను నియమించుకొని అత్యధిక సమయం అక్కడే గడుపుతారు. 60 ఎకరాల పొలంలో 20 ఎకరాలు మామిడి తోట సాగు చేస్తున్నారు. ఈ తోటలోనే ఆవులకు పశుగ్రాసం లభిస్తుంది. వర్షాకాలం నేలపై వచ్చిన గ్రాసమే పశువులకు మేత సమృద్ధిగా లభిస్తుంది. వేసవి కాలంలో మాత్రం బోరు కింద 5 ఎకరాలు పశుగ్రాసం పెంచి పచ్చి మేత అందిస్తారు.

**అదనపు ప్రయోజనాలు..**

ఏటా ఆవుల గోమూత్రం, పేడ ద్వారా మామిడి తోటకు సరిపడా సేంద్రియ ఎరువు లభిస్తుంది. ట్రాక్టర్ ఎరువు కొనుగోలుకు రూ.5 వేలు అవుతుంది. సొంతంగా ఆవుల ద్వారా వచ్చే ఎరువుకు రూ.1.50 లక్షలు ఆదాయం లభిస్తోంది.

● ఆవుల పాలు పూర్తిగా దూడలకే వదిలేసి దూడలను పెంచి ఏటా విక్రయించడం ద్వారా ఏటా రూ.లక్షలు ఆదాయం వస్తోంది.


● సేంద్రియ ఎరువుల వాడకంతో రసాయన ఎరువుల వాడకం కంటే సగం పెట్టుబడి తగ్గుతుంది. భూసారం పెరిగి పంటలు అధిక దిగుబడి వస్తుంది. ఆరోగ్యమైన పంట చేతికి వస్తుంది.

● గోమూత్రంతో జీవామృతంతో పంటలపై తెగుళ్ల నివారణకు దోహదపడుతోంది.

● ఇటీవల రైతు దినోత్సవం సందర్భంగా దేశీయ ఆవుల పోషణపై రాష్ట్ర స్థాయి సదస్సులో ఉత్తమ రైతుగా శివవీరారెడ్డికి ప్రశంసా పత్రం అందించి సన్మానం చేశారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రవీణ్ రావు.. శివవీరారెడ్డి దంపతులను ఘనంగా సన్మానించి జ్ఞాపిక ప్రశంసా పత్రం అందించారు. పశుసంపద తగ్గుతున్న ప్రస్తుత తరుణంలోనూ 80 దేశీయ ఆవుల పోషణతో రైతులందరికీ ఆదర్శంగా నిలిచారు. దీంతో పాటు 20 ఎకరాల్లో 1000 మామిడి చెట్లు, పొలం చుట్టూ 60 ఎకరాల పొలానికి కంచెగా 4 వేల టేకు చెట్లు పెంపకం చేపట్టారు. ఏటా మామిడితో రూ.4 నుంచి రూ. 5 లక్షల మేర ఆదాయం వస్తోందని రైతు చెబుతున్నారు.

**రెండువైపులా లాభాలు :** ఓ వైపు ఆవుల పోషణతో ఏటా రూ. 3 లక్షలు ఆదాయం వస్తోంది.. కేవలం దూడల విక్రయం ద్వారా లాభం. దీంతోపాటు అదనంగా ఆవుల నుంచి వచ్చే పేడ, గోమూత్రం మామిడితోటకు ఎరువుగా వేయడం ద్వారా ఏటా రూ. 4 లక్షల నుంచి 5 లక్షల మామిడి పండ్ల నుంచి ఆదాయం వస్తోంది.. ఇలా రెండు వైపులా ఆదాయం వస్తోంది. సేంద్రియ ఎరువుల ద్వారా విక్రయించే మామిడి పండ్లకు మార్కెట్‌లో మంచి డిమాండు ఉంటుంది.. రైతుల గోవుల సంరక్షణతో అనేక ప్రయోజనాలు పొంది లాభాలు సాధించవచ్చు.

*- శివవీరారెడ్డి, రైతు, చాకలివానిపల్లి, దామరగిద్ద*



మాగనూరు గ్రంథాలయంలో చదువుకుంటున్న పాఠకులు

విద్య ఒక నిరంతర ప్రక్రియ.. అమ్మ ఒడిలో కూర్చొని ఓనమాలు నేర్చుకునేది మొదలు.. మనిషి అస్తమించే వరకు ఏదో ఒక అంశాన్ని తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తుంటారు.. ఈ జ్ఞాన సముపార్జనలో గ్రంథాలయాలు కీలకపాత్ర పోషిస్తాయని, మక్తల్ లాంటి వెనుకబడిన ప్రాంతంలో పేద విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించి పోటీ పరీక్షలకు సమాయత్తం చేసేందుకు మక్తల్‌కు చెందిన నర్సింహులు తన తల్లి అనంతమ్మ పేరుమీదుగా మక్తల్, మాగనూరులో అమ్మ స్మారక గ్రంథాలయాలు ఏర్పాటు చేశారు. సిబ్బంది కొరతతో ప్రభుత్వ గ్రంథాలయాలే మూత పడుతున్న పరిస్థితుల్లో 24 గంటలు సేవలను అందిస్తున్నాయి. వీటి నిర్వహణకు ప్రతి నెలా రూ. 10 వేలు వెచ్చిస్తున్నారు.

– న్యూస్‌టుడే, మక్తల్

● సొంత ఖర్చుతో నిర్వహణ
● దిన, వార, పక్ష మాస పత్రికలు
● అందుబాటులో పోటీ పరీక్షల పుస్తకాలు
● ప్రభుత్వ కార్యాలయానికి దీటుగా సేవలు

# గ్రంథాలయాలు నెలకొల్పి.. జ్ఞానం పంచి..

మక్తల్ పట్టణానికి చెందిన నర్సింహులు వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు.. చదువుకునే రోజుల్లో పోటీ పరీక్షల పుస్తకాలు కొనేందుకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. రోడ్లు భవనాల శాఖలో గ్యాంగ్‌మెన్‌గా పని చేస్తున్న తల్లి అనంతమ్మ 2009 సెప్టెంబరులో చనిపోయిన సమయంలో తల్లి పేరున పది మందికి ఉపయుక్తమైన కార్యం చేపట్టాలని నిర్ణయించుకొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎమ్మెస్సీ చదివే రోజుల్లో అక్కడ 24 గంటలు తెరిచి ఉండే గ్రంథాలయం ఉంది. అదే స్ఫూర్తితో అమ్మ పేరున 24 గంటలు అందుబాటులో ఉండే గ్రంథాలయం ఏర్పాటు చేసి యువతకు జ్ఞానం అందించాలని సంకల్పించారు. తల్లి పేరున వచ్చిన పీఎఫ్ నుంచి రూ. 2 లక్షలు వెచ్చించి అంబేడ్కర్ నగర్‌లో భవనం నిర్మించారు. 2010 జనవరి 3న అమ్మ స్మారక గ్రంథాలయం సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. మాగనూరులో 2014 జనవరి 3న సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని గ్రంథాలయం ఏర్పాటు చేశారు. ఆయా గ్రంథాలయాల్లో దిన, మాస, పక్ష పత్రికలతో పాటు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమయ్యే పుస్తకాలు అందుబాటులో ఉంటున్నాయి. ఈ గ్రంథాలయాలు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులతో కిటకిటలాడుతున్నాయి. గ్రంథాలయాల నిర్వహణపై జేఏసీ ఛైర్మన్ కోదండరాం, ప్రజాకవి గోరటి వెంకన్న గ్రంథాలయాలను సందర్శించి, నర్సింహులు కృషిని అభినందించారు.



**పేదల ఇబ్బందులు తీర్చేందుకే..:** నేను చదువుతున్న సమయంలో పుస్తకాలు కొనే స్థోమత లేక, ప్రభుత్వ గ్రంథాలయాలకు వెళ్లి చదువుకునే వాడిని. నాలాంటి వారి కోసం ఇబ్బందులను గమనించి సొంత ఖర్చుతో అమ్మ అనంతమ్మ స్మారక గ్రంథాలయాలను ఏర్పాటు చేశా. ప్రత్యేకించి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండే విధంగా పుస్తకాలను గ్రంథాలయంలో ఏర్పాటు చేస్తున్నా. వీటి నిర్వహణకు ప్రతి నెలా రూ. 10 వేలు అవుతున్నా భారమనిపించడం లేదు. దాతలెవరైనా నగదు రూపంలో కాకుండా పుస్తకాలను వితరణ చేస్తే స్వీకరించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తున్నాం.

*- నర్సింహులు, అమ్మ స్మారక గ్రంథాలయ నిర్వాహకులు, మక్తల్*



మక్తల్ : అమ్మ స్మారక గ్రంథాలయం



**విద్యార్థులకు వరం..:** మక్తల్ పట్టణంలో ఏర్పాటు చేసిన అమ్మ గ్రంథాలయం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది. విద్యార్థుల పేర్లు రాసుకొని ఇంటి వద్ద చదువుకునేందుకు ఉచితంగా పుస్తకాలు ఇస్తున్నారు. నేను 2012 డీఎస్సీకి సిద్ధమవుతున్న వేళ, ఈ గ్రంథాలయంలో చదవడం చాలా ఉపయోగపడి ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యా. ఇలాంటి గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకే కాకుండా అందరికి ప్రయోజనకరంగా ఉంది. విద్యార్థుల్లో పఠనాసక్తి పెంపొందుతుంది. పుస్తకాలు కొనలేని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పేద విద్యార్థులకు ఇదో వరంలా మారింది.

*- హైమావతి, ఉపాధ్యాయురాలు, మక్తల్*



**ఎంతో ఉపయోగపడింది.. :** ఉస్మానియాలో ఎంఏ తెలుగు పూర్తి చేసి పీహెచ్‌డీ చేసేందుకు సిద్ధమవుతున్నా. 2013 మక్తల్‌లో డిగ్రీ చదివే రోజుల్లో అమ్మస్మారక గ్రంథాలయానికి ప్రతి రోజు వెళ్లి పుస్తకాలు చదివేవాడిని. పుస్తక పఠనం మెరుగు పడి ఎంఏ చదవడంలో చాలా ఉపయోగపడింది. రాత్రి పూట అక్కడే నిద్రించి, చదువుకేనేవాడిని. ఈ గ్రంథాలయంలో పుస్తక పఠనం పెంపొంది, సాహిత్య ప్రవేశం కలిగింది. అనేక సాహిత్య పుస్తకాలు చదవడంతో వెన్నెల వనం అనే కవితా సంపుటిని రచించా. నిర్వాహకుడి సేవలు అభినందనీయం.

*- సూర్యచంద్ర, మక్తల్*

> సాధనలేకుండా విజయాన్ని కోరుకోవడం, ఎండమావిలో నీటికై ఆశించడమే
> – గాంధీజీ

# హాయ్! బుజ్జీ!!

## జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

| | | |
|---|---|---|
| 1. ఇరుగూ | ☐ ☐ ☐ | |
| 2. తాడో | ☐ ☐ | |
| 3. చదువూ | ☐ ☐ | |
| 4. ఊరూ | ☐ ☐ | |
| 5. అందం | ☐ ☐ | |
| 6. చీకూ | ☐ ☐ | |

- ఎ. శోభాదేవి, హైదరాబాద్

## పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Prison = చెరసాల
- ఆది = మొదలు

## నవ్వుల జల్లులు!

**టీచర్:** రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?

**రవి:** మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!

- పి.వి.రమణకుమార్, చిలకలూరి పేట

**బిట్టు:** నాకు వంద రూపాయలు దొరికాయోచ్...

**చింటు:** ఆ వంద నాదే...

**బిట్టు:** నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...

**చింటు:** అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!

- బి.రామారావు, నిజామాబాద్




## చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?

- వాడపల్లి, నవచరణ్ రాయుడు, గొల్లలవలస

## ఏమిటది?

ЯOOD

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

# ఇటలీ

పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!



- **దేశం:** ఇటలీ
- **రాజధాని:** రోమ్
- **జనాభా:** 6,05,99,936
- **విస్తీర్ణం:** 3,01,338 చదరపు కిలోమీటర్లు
- **భాష:** ఇటాలియన్
- **కరెన్సీ:** యూరో

# అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!



**జెండా:** ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ప్ పర్వతాలపై ఉన్న పొగ మంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.



- ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యధరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుందిది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లొవేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుంది దేశం.
- ఇటలీ అనేపేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.

## విదేశం... విశేషం!







- రోమ్, నప్లెస్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.
- ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.
- దీనికి 'బెల్ పెసె' అని పేరు. దీనర్థం అందమైన దేశం.
- ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.
- ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.
- ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.
- ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పెద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.
- వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.
- ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.
- మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయోలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.
- పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ అయిదో దేశం. ఏటా అయిదు కోట్ల మంది సందర్శిస్తారు.
- ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెసె టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.
- దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ప్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.


# మేధావుల మెదడు పెద్దదా?

## ఎందుకు? ఏమిటి? ఎలా?

**ప్రశ్న:** సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?

- సీఏ పద్మనాభరావు, విజయనగరం

**జవాబు:** మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు.



ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్ధరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబులు: జతను పట్టుకోండి: 1. ఇరుగూ పొరుగూ 2. తాడో పేడో 3. చదువూ సంధ్యా 4. ఊరూ వాడా 5. అందం చందం 6. చీకూ చింతా ఏమిటది: Back door చిలిపిప్రశ్న: కండక్టర్!

# నిధుల వినియోగంపై వీడిన పీటముడి

- రూ.1.75 కోట్లకు పేటకు అనుమతి
- మిగిలిన పురపాలికలకు మినహాయింపులేని వైనం



పేట : గత వేసవిలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

**నిధుల లేమితో ఇబ్బంది పడుతున్న పురపాలికలకు జీవం పోసేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్( లేఅవుట్ రెగ్యులరైజేషన్) పథకం నిధుల వినియోగంపై రాష్ట్ర పురపాలికశాఖ కొత్త ఆదేశాలను జారీ చేసింది. ఇటీవల మంత్రి కేటీఆర్ నిర్వహించిన వీసీలో పురపాలికల్లోని క్రమబద్ధీకరణ నిధులను స్వచ్ఛభారత్ పథకానికి వినియోగించుకోవాలని మౌఖిక ఆదేశాలు జారీ చేయగా, పేట పురపాలికలోని క్రమబద్ధీకరణ నిధులను ట్యాంకర్ల బిల్లులకు వినియోగించుకోవాలని మంత్రి , పురపాలికశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పేటలో గతేడాది కాలంగా రూ.1.75 కోట్ల ట్యాంకర్ల బిల్లులకు మోక్షం కలగనుంది. పేటతో పాటు జిల్లాలోని ప్రధాన పురపాలికల్లోనూ క్రమబద్ధీకరణ పథకం కింద రూ.24.91 కోట్ల నిధులు మూలుగుతున్నాయి. పేట పురపాలికకు ఇచ్చిన విధంగానే మిగతా మూడు ప్రధాన పురపాలికలకు మినహాయింపు ఇస్తే అక్కడ అభివృద్ధి పనులు మరింత ముందుకు సాగనున్నాయి.**

**- న్యూస్‌టుడే, నారాయణపేట**

ఎల్ఆర్ఎస్ జీవో నంబర్ 151 ప్రకారం ఆ పథకం కింద పురపాలికలో జమ అయిన నిధులను కేవలం ఖాళీ స్థలాలు, పార్కుల అభివృద్ధి, ప్రజా ఉపయోగమైన పనులకు మాత్రమే వినియోగించాలి. వాటికి మినహాయించి ఇతర పనులకు వినియోగించడానికి వీలు లేదు. ఈ నిబంధనలతో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నాలుగు ప్రధాన పురపాలికల్లో ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్ పథకాల కింద పురపాలికలకు సమకూరిన రూ. కోట్ల నిధులు ఆయా పుర ఖాతాల్లోనే మూలుగుతున్నాయి. తాజాగా నారాయణపేట పురపాలికలో ఎల్ఆర్ఎస్ కింద వచ్చిన రూ. 2.10 కోట్ల నిధుల్లో రూ.1.75 కోట్ల నిధులను నీటి ట్యాంకర్ల బకాయిల చెల్లింపునకు వినియోగించుకోవాలంటూ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేయడంతో ఇన్నాళ్లు ఖాతాలో ఉన్న ఎల్ఆర్ఎస్ నిధుల వినియోగంపై స్పష్టత ఏర్పడింది. ఎల్ఆర్ఎస్‌తో పాటు మూడు( గద్వాల మినహాయించి)పురపాలికల్లో బీఆర్ఎస్( బిల్డింగ్ ఫినలైజేషన్ స్కీం) కింద రూ. 41.88 లక్షల నిధులున్నాయి.

**ఖాతాల్లో నిల్వ ..:** ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మిగతా మూడు ప్రధాన పురపాలికలైన మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాలలో ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా రూ. 24.91 కోట్ల నిధులు ఖాతాల్లో నిల్వ ఉన్నాయి. నారాయణపేట పురపాలికకు ఇచ్చిన ప్రత్యేక ఉత్తర్వుల మాదిరిగానే ఆ మూడు పురపాలికలకు ఇస్తే బావుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. జిల్లా కేంద్ర పురపాలిక మినహాయిస్తే మిగతా వనపర్తి, గద్వాల పురపాలికల్లో ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే నిధులు తప్ప అంతగా ఆదాయం ఏమి లేకపోగా అప్పుడప్పుడు అత్యవసరంగా చేపట్టే పనులకు సాధారణ నిధులను వినియోగిస్తున్నారు. ఎల్ఆర్ఎస్ పథకం నిధులను వినియోగించుకోవాలనే ఆదేశాలు వస్తే ఆ మూడు పురపాలికల్లో రూ. కోట్ల అభివృద్ధి పనులు జరిగే అవకాశం ఉంది.

**ఉమ్మడి పాలమూరు జిల్లాలోని నాలుగు ప్రధాన పురపాలికల్లో ఎల్ఆర్ఎస్ నిధుల వివరాలు**

| పురపాలిక | క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులు | పూర్తిచేసినవి | వచ్చిన రుసుం (రూ. కోట్లల్లో) |
|---|---|---|---|
| మహబూబ్‌నగర్ | 11,096 | 4000 | రూ. 20.36 |
| వనపర్తి | 1531 | 462 | రూ. 3.10 |
| నారాయణపేట | 1045 | 477 | రూ. 2.10 |
| గద్వాల | 264 | 90 | రూ. 1.45 |

**నిబంధనల మేరకు :** పురపాలికల్లో ఎల్ఆర్ఎస్ నిధులను వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు వినియోగించుకోవాలని ఇటీవలే నిర్వహించిన వీసీలో పురపాలికశాఖ మంత్రి కేటీఆర్ సూచించారు. నిబంధనల ప్రకారం ఎల్ఆర్ఎస్ నిధులను ఇతర వాటికి వినియోగించరాదు. కాని ప్రభుత్వం ఆదేశిస్తే మరే ఇతర అభివృద్ధి పనులకైనా వినియోగించుకోవచ్చు. నారాయణపేటలో ట్యాంకర్ల పెండింగ్ బిల్లుల చెల్లింపునకు ఆ నిధులు వినియోగించుకోవచ్చని మంత్రి కేటీఆర్, ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం ఉంది..

**- విద్యాసాగర్, ఏసీపీ, పట్టణ ప్రణాళిక విభాగం, మహబూబ్‌నగర్ పురపాలిక కార్యాలయం**

# రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి



భారతి మృతదేహం

**నారాయణపేట, న్యూస్‌టుడే :** రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ మధుసూదన్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఊట్కూరు మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని భారతి(17) పేటలోని సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతోంది. శుక్రవారం ఊట్కూరు మండలం మొగ్దుంపూర్ గ్రామానికి చెందిన నర్సింహ అనే యువకుడితో కలిసి భారతి లోకపల్లి లక్ష్మీదేవి జాతరకు వెళ్లి, తిరుగు ప్రయాణంలో పట్టణ సమీపంలోని ఐటీఐ కళాశాల వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో భారతి కిందపడి తలకు తీవ్ర రక్తగాయమైంది. అదే దారిలో వెళ్తున్న లోకపల్లికి చెందిన కొందరు భారతిని స్థానిక ప్రాంతీయ ఆస్పత్రికి తరలించగా అటు నుంచి జిల్లా కేంద్ర ఎస్వీఎస్‌కు, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ భారతి శుక్రవారం రాత్రి మృతి చెందింది. కాగా ఈ సంఘటనపై శనివారం భారతి తండ్రి అశోక్ పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన కూతురు భారతిని నర్సింహ ఆరు నెలల కాలంగా ప్రేమిస్తున్నాడని శుక్రవారం జాతరకు తీసుకెళ్లిన నర్సింహ కొట్టినందు వల్లే చనిపోయిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కట్నం వేధింపులతో మహిళ బలవన్మరణం



వెంకటేశ్వరమ్మ (పాత)

**మక్తల్ గ్రామీణం, న్యూస్‌టుడే :** అదనపు కట్నం కోసం వేధింపులు తాళలేక ఓ మహిళ పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మక్తల్ మండలం అనుగొండ గ్రామానికి చెందిన శ్రీనివాసాచారి కుమార్తె వెంకటేశ్వరమ్మ(23)ను మహబూబ్‌నగర్ మండలం ధర్మాపూర్ గ్రామానికి చెందిన శివకుమార్‌తో 2017లో వివాహం జరిపించారు. పెళ్లయిన కొత్తలో వీరి కాపురం బాగానే ఉన్నా కొన్ని నెలల నుంచి అదనపు కట్నం కోసం అత్త , మామలు, భర్త వేదింపులకు గురి చేశారన్నారు. ఈ క్రమంలో శుక్రవారం అత్త సుజాత.. వెంకటేశ్వరమ్మను మక్తల్‌కు తీసుకొచ్చి తండ్రికి అప్పగించి వెళ్లిపోయిందన్నారు. ఈ క్రమంలో ఆమె బంధువుల ఇంటికి వెళ్తున్నాని తండ్రికి చెప్పి పురుగుమందు తాగి నారాయణపేటకు వెళ్లే బస్సులో ప్రయాణిస్తుండగా ఉప్పర్‌పల్లి స్టేజీ వద్ద వెంకటేశ్వరమ్మ స్పృహ తప్పి అపస్మారక స్థితిలో ఉండగా గమనించిన ప్రయాణికులు తండ్రి శ్రీనివాసాచారికి సమాచారం అందించారు. వెంటనే ఆయన అక్కడకు చేరుకొని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్సలు నిర్వహిస్తుండగా శనివారం తెల్లవారుజామున మృతి చెందింది. భర్త, అత్త మామలు అదనపు కట్నం కావాలని తన కుమార్తెను వేధింపులకు గురిచేయడంతో ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

# కూలీ పనులకు వచ్చి.. కానరాని లోకాలకు

- ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన టిప్పర్
- ఇద్దరు కూలీల మృతి.. కోకాపేట వద్ద ఘటన



ప్రమాద స్థలంలో మృతదేహాలు

**రంగారెడ్డి జిల్లా, న్యూస్‌టుడే:** పొట్టకూటి కోసం పనికి వెళ్లి తిరిగి వస్తున్న ఇద్దరు కూలీలను టిప్పర్ రూపంలో మృత్యువు కబళించింది. ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరు పాలమూరు కూలీలను టిప్పరు ఢీకొట్టిన సంఘటనలో తీవ్రగాయాలతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన కోకాపేట యు జంక్షన్ వద్ద శనివారం సాయంత్రం జరిగింది. నార్సింగి ఠాణా ఎస్ఐ డి.వెంకటేష్ కథనం ప్రకారం... మహబూబ్‌నగర్ జిల్లా మద్దూరు మండలం దమగ్నాపూర్ గ్రామానికి చెందిన వడ్డె మహిపాల్(26), కుమ్మరి నరేష్ (26) కూలీ పని కోసం వలస వచ్చి నార్సింగిలో నివాసం ఉంటున్నారు. మహిపాల్‌కు భార్య ఒక కొడుకు, కూతురు ఉండగా, నారాయణకు భార్య ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. ఎప్పటి మాదిరిగానే శనివారం గండిపేటకు కూలీపనికి వెళ్లిన వీరు సాయంత్రం ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా కోకాపేట యు జంక్షన్ వద్ద వెనక వేగంగా దూసుకువచ్చిన టిప్పర్ ఢీకొట్టింది. ఈ సంఘటనలో ద్విచక్రవాహనంపై వెళుతున్న మహిపాల్, నరేష్‌లు తీవ్రగాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను మార్చురికి తరలించి ట్రాఫిక్‌ను నియంత్రించారు. సంఘటనా స్థలంలో మృతుల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. రోజంతా కష్టపడి మరో ఐదు నిమిషాల్లో భార్యా పిల్లల వద్దకు చేరుతామనగా ప్రమాదం బారిన పడి ప్రాణాలు కోల్పోవడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం




మాట్లాడుతున్న టీ-మాస్ జిల్లా కన్వీనర్ వినోద్‌కుమార్

**పాలమూరు, న్యూస్ టుడే :** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, వారి సమస్యలపై రాజీలేని పోరాటాలకు సిద్ధమవుతున్నట్లు తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్య వేదిక (టీ-మాస్) జిల్లా కన్వీనర్ వినోద్‌కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోటి ఆశలు, ఆకాంక్షలతో తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, కాని పాలకులు ప్రజల ఆశలను వమ్ము చేసేవిధంగా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. పెరిగిన జనాభా నిష్పత్తి ప్రకారం గిరిజనులకు,. మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి ఇంతవరకు దాని గురించి మాట్లాడడం లేదన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి రాములు మాట్లాడుతూ యువకులు తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశించి భంగపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం సంక్షోభంలో ఉందని దాని గురించి పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా, సామాజిక తెలంగాణ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 20న జిల్లా కేంద్రంలో భారీ బహిరంగసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ప్రజా గాయకుడు గద్దర్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఐలయ్య, విమల, రాజు, అద్దంకి దయాకర్ తదితరులు హాజరవుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు రాయికంటి రాందాస్, మంత్రి నర్సింహ, గులాం గౌస్, కృష్ణయ్య, రాములు, కురుమూర్తి, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

## భారత జాతీయోద్యమం

**1.** భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
1) అకడెమిక్ అసోసియేషన్
2) బెంగాల్ భూస్వాముల సంఘం
3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

**2.** అకడెమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

**3.** కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.
I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ A) 1870
II) బొంబాయి అసోసియేషన్ B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్ C) 1852
IV) పూనా సార్వజనిక సభ D) 1851
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

**4.** లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

**5.** 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

**6.** 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

**7.** ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

**8.** 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారట్

**9.** 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యనాథ్

**10.** భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

**11.** తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య?
1) 76 2) 78 3) 72 4) 79

**12.** భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

**13.** కింది అంశాలను జతపరచండి.
I) జార్జి యూలె A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జీ B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు C) నాగ్‌పూర్
IV) పి. ఆనందాచార్యులు D) కాన్పూర్
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C

✪ వందేమాతరం ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?
ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) వి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.
1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి
జవాబు: 3

# ప్రతిభ

# 'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

**14.** 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్‌లా

**15.** 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

**16.** భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
1) గాంధీజీ 2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

**17.** మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

**18.** బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

**19.** వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

**20.** భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

**21.** బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
1) సెంట్రల్ ప్రావిన్సెస్ 2) సెంట్రల్ ప్రిన్స్‌బరి
3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

**22.** 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
3) దాదాభాయ్ నౌరోజీ
4) స్వామి దయానంద సరస్వతి

**23.** 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'భిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

**24.** 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

**25.** మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

**26.** రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్



**27.** 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

**28.** గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
1) గాంధీజీ 2) తిలక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

**29.** 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం
2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

**30.** 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

**31.** 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

**32.** అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

**33.** 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

**34.** వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

**35.** భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

**36.** మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్ 4) లాలా హరదయాళ్

**37.** 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి 4) లోకమాన్య

**38.** సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

**39.** న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
3) అరవిందో ఘోష్ 4) అంబేద్కర్

**40.** పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

**41.** వందేమాతరం ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

**42.** ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
1) తిలక్ 2) అరవిందుడు
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

**43.** వందేమాతరం ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

**44.** ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

**45.** భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1853 2) 1883 3) 1886 4) 1892

**46.** భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ నేషనల్ యూనియన్
4) ఇండియన్ నేషనల్ లీగ్

**47.** 1909 నాటి ఆలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్‌బహదూర్ సప్రూ

**48.** ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
1) అరవిందుడు 2) రవీంద్రుడు
3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

**49.** ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతరం ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

**50.** 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

**51.** 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లోఖాండే
3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

**జవాబులు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1-2 | 10-2 | 19-2 | 28-2 | 37-2 | 46-3 |
| 2-1 | 11-3 | 20-3 | 29-4 | 38-2 | 47-1 |
| 3-4 | 12-3 | 21-2 | 30-2 | 39-2 | 48-1 |
| 4-2 | 13-2 | 22-3 | 31-1 | 40-3 | 49-3 |
| 5-2 | 14-3 | 23-4 | 32-1 | 41-2 | 50-1 |
| 6-1 | 15-4 | 24-1 | 33-3 | 42-4 | 51-3. |
| 7-3 | 16-3 | 25-4 | 34-3 | 43-3 | |
| 8-4 | 17-4 | 26-1 | 35-1 | 44-2 | |
| 9-3 | 18-1 | 27-1 | 36-1 | 45-3 | |

*- Reddi Guruswamy*

**Q:** Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

**A:** First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

*Pillalamarri Ashok*

**Q:** Sir, where should we use "due to, owing to, because of"?

**A:** In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

**Eg:** Due to heavy rain, the college has been closed =
Owing to heavy rain the college has been closed =
Because of heavy rain, the college has been closed.

# ప్రతిభ SPOKEN ENGLISH 954

**మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...**

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

**Email your questions to: pratibhadesk@eenadu.net**



Writer
**- M. Suresan**

# Q&A I would rather die than...




*- T. Parshuram, Karimnagar*

**Q:** Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

**A:** Please note that explain is not followed by about. It is just 'explain'.

**Uses of would:**

1) In indirect speech, mostly would is used as the past form of will.
   **Eg:** He said, 'I will come'. Indirect speech: He said that he <u>would come</u>.
2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).
   **Eg:** Would you lend me your pen please?
3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).
   **Eg:** I would he were here now. (= I wish he were....).
4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).
   **Eg:** I would rather die than tell a lie.
5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).
   **Eg:** I would like to visit America. (not possible right now).
6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:
   **Eg:** If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)
7) 'Would' with 'not' means refusal to do something.
   **Eg:** I would never do that in my life (ఎప్పటికీ చేయను).

*- Sanjeev Naddunuri*

**Q:** Sir please say in English -
వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

**A:** They got / had all of us out.

*- Eswar*

**Q:** Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?
Ex: Eswar was appointed as CEO.

**A:** Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

**Q:** Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

**A:** Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a <u>noun</u> or an '-ing' form (gerund).

**Eg:** I enjoyed the trip (noun).

★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

**Eg:** a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.

b) He denied participation (noun) in the party.
He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.

**Eg:** He denied that he had stolen the book.

c) He has stopped his morning walks (noun).
He has stopped taking (gerund) walking in the mornings.

★ Same is the case with appreciate, regret, avoid, and consider.




*- Ashok Pyarasani*

**Q:** Sir, why don't we use " to" in this sentence I am going to home?

**A:** That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

## Should conveys an...

*- Madhusudhan, Chintalapudi*

**Q:** Sir, please let me know the difference between similar and identical. How to use them?

**A:** If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

**Q:** Sir, please explain the following
1) How to use should and could?
2) What is the difference between urge and ask?

**A:** 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

**Eg:** a) You should do it immediately (Order).
b) I should be at office by 10 (Duty).
c) I should be at the station by 10, or I will miss the train (Necessity).

d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ *COULD* is i) the past form of can. It means being able to do something in the past.

**Eg:** He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).

**Eg:** I <u>thought</u> that he <u>could help</u> me.

ii) It is used in indirect speech too, in place of can.

**Eg:** He said, 'I think he <u>can help</u> her'.
**Indirect speech:** He said that he <u>could help</u> her.

iii) 'Could' expresses for probability.

**Eg:** He could be dangerous (= it is probable that he will cause danger).

iv) 'Could' in the question form expresses the politest form of request.

**Eg:** Could you please help me?

**2) Urge** = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.


# Vocabulary

**1. Appropriate =** proper/ suitable (సరైన).
**Eg:** The title is appropriate for the movie
✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).
**Eg:** His behaviour at the dinner was very inappropriate.

**2. Discriminate** = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).
**Eg:** Pets can discriminate between their owners and others.
b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).
**Eg:** Present employment policies still discriminate against women.
✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

**3. Tenant** = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).
**Eg:** The tenant of the house is refusing to vacate the house.
✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

**4. Sensible** = Wise. (తెలివైన)




**Eg:** Her decision not to marry him is a sensible one.
✪ Sensible X Foolish.
**Eg:** His decision to give up the job is foolish.

**5. Prestigious =** Causing respect and admiration / having high status (ప్రతిష్టాత్మకమైన)
**Eg:** My friend holds a prestigious post in the government.
✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).
**Eg:** His earnings are insignificant.

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

# రెండు భాగాలుగా పాలమూరు ఎత్తిపోతలు
## అధ్యయన వేదిక డిమాండ్

**భూత్పూర్, న్యూస్‌టుడే :** జిల్లా రైతులకు, ప్రజలకు మేలు చేయాలంటే పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండు భాగాలుగా విభజించాలని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవచారి డిమాండ్ చేశారు. నీళ్ల కోసం నిర్వాసితుల కోసం చేపట్టిన ప్రచారోద్యమంలో భాగంగా శనివారం భూత్పూర్‌లో విలేకరులతో మాట్లాడారు. పాలమూరు పథకంలో నార్లాపూర్ నుంచి డిండి పేరిట నీరు తరలించే పథకాన్ని వెంటనే నిలుపు చేయాలని నల్గొండ జిల్లాకు నాగార్జునసాగర్ నుంచి జలాలు అందించాలన్నారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఉమ్మడి జిల్లాకు నీళ్ల విషయంలో జరుగుతున్న అన్యాయంపై ప్రజలకు వివరించేందుకు యాత్ర కొనసాగుతోందని జిల్లా ప్రజలు చైతన్యమై ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వామన్‌కుమార్, తెలంగాణ ప్రజాఫ్రంట్ కన్వీనర్ వందనం శ్రీను, సభ్యులు శివరాయప్ప, నగేష్ పాల్గొన్నారు.

# టీకాల కార్యక్రమాన్ని పరిశీలించిన యూనిసెఫ్ బృందం

**అడ్డాకుల, న్యూస్‌టుడే :** మండలంలోని పలు గ్రామల్లో మీజిల్స్, రుబెల్లా టీకా కార్యక్రమం మండల వైద్యాదికారి డా. ఝాన్సీ ఆధ్వర్యంలో జరిగింది. కన్మనూరు, బలీద్‌పల్లి, పెద్దమునుగాల్‌చేడ్, చిన్నమునుగాల్ చేడ్, గుడిబండ గ్రామాల్లో టీకాల పంపిణీ జరిగింది. అయిదు గ్రామాల్లో ఆరు పాఠశాలలకు గాను మొత్తం 660 మంది విద్యార్థులకు టీకాలు వేశామని ఝాన్సీ వివరించారు. దిల్లీ నుంచి వచ్చిన యూనిసెఫ్ కేంద్ర బృందం సభ్యులు పెద్దమునుగాల్‌చేడ్, చిన్నమునుగాల్‌చేడ్ గ్రామాల్లోను టీకాలు వేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. పాఠశాలలో టీకాలు వేసుకున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎం విద్యార్థులకు టీకాలు వేసే విధానాన్ని పరిశీలించారు. ఎంబీ టీకాపై ముందస్తుగా అవగాహన ఉందా అని అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, అక్కడ ఉన్న ఇతర సిబ్బందిని ప్రశ్నించారు. యూనిసెఫ్ ప్రతినిధి అబ్బాస్, వైద్య సిబ్బంది జానకి, సుభాషిణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈటీవీలో ఈనాడు

**ఉదయం**

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

**మధ్యాహ్నం**

12-00: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్‌తో.. (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-30: సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం (గోపీచంద్, అనుష్క).

**సాయంత్రం**

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

**రాత్రి**

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగజ్జెల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా.. హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: స్పెషల్ మూవీ: ఇష్టం (చరణ్, శ్రేయ).

## ఈటీవీ ప్లస్

**మధ్యాహ్నం**

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

**సాయంత్రం**

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'రెండు రెళ్ళు ఆరు'

**రాత్రి**

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

## ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవి - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (రా.9:30,11:30)

## ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: లేడీస్ డాక్టర్ (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: మార్నింగ్ షో: పవిత్రప్రేమ (సుధాకర్, జయమాలిని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: తొలివలపు (గోపీచంద్, స్నేహ), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: ఇండియన్ సోల్జర్ (అరుణ్ పాండ్యన్, వినీత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తజయదేవ (ఏఎన్నార్, భానుమతి), 10-00: అపురూపచిత్రాలు: నటసామ్రాట్ ఏఎన్నార్, కృష్ణకుమారి నటించిన కమనీయకుటుంబ కథా చిత్రం 'వాగ్దానం' విశేషాలు....

## ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిజొన్న ఓట్స్ టిక్కిస్, ఉ.8.00 : వంటచేయుతరమా - బ్రెడ్ కబాబ్స్, ఉ.9.30: గోరుముద్దలు - మంగుళూర్ బన్స్, ఉ.11.00 : బాబాయ్ హోటల్ - సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.00, రా.8:30: సూపర్ ఛీమ్ - గేమ్‌షో, మ.1.00: ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ అతిథి, మ.1.30, రా.08.30: ప్రముఖ రెస్టారెంట్‌లో ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్ - ఎగ్ పకోడి, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - గుళ్ళ శనగపప్పు జంతికలు & ఆవల్ పుట్టు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ - తెరియాకు చికెన్, సా.5.00: స్నాక్స్ - టొమాటో పాస్తా, రా.7.00: మమ్మీస్ కిచెన్ - మ్యాకోరోని చీజ్ బాల్స్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫి ఆలూ పరోట, రా.10.15: చోటా చెఫ్ - ఎగ్ పకోడి.

## ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ చింతామణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

## ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

**ఉదయం:** 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ వేంకటరమణ దేవస్థానం, మంజుగుని, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

# ఏ ఛానల్లో ఏముంది.. 20-08-2017

**SVBC:** **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 అరసవెల్లి - డాక్యుమెంటరీ, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భావయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 భరతోత్సవం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

**భక్తి TV:** **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వారఫలం, 09-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 వేదం.. జీవననాదం, 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

**జీ తెలుగు:** ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: పూజ, మధ్యాహ్నం: 12-00 శ్రావణ లక్ష్మీ ఈవెంట్ రిపీట్, 03-00 సినిమా: పండగచేస్కో, సాయంత్రం: 06-00 సినిమా: విన్నర్, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 పెళ్లిపుస్తకం, 10-30 పోలీస్ డైరీ, 11-30 చిత్రపురి.

**మా:** ఉదయం: 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: 24, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: జనతా గ్యారేజ్, 03-00 సినిమా: సర్దార్ గబ్బర్‌సింగ్, **సాయంత్రం:** 06-00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

**జెమిని:** ఉదయం: 06-00 నిత్యారాధన, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: కితకితలు, 10-20 సినిమా: నరసింహ, **మధ్యాహ్నం:** 02-10 సినిమా : కరెంట్ తీగ, **సాయంత్రం:** 04-50 సినిమా: రేస్ గుర్రం, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: శ్రీఆంజనేయం.

**HBO:** ఉదయం: 06-00 ఆల్‌మోస్ట్ హీరోస్, 07-35 మిషన్: ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 09-49 కుంగ్ ఫూ పాండా , 11-25 స్పై కిడ్స్ 2 ఐస్‌ల్యాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 01-21 13 అవర్స్, మధ్యాహ్నం: 03-55 స్టార్ ట్రెక్ ఇన్‌టు డార్క్‌నెస్, సాయంత్రం: 06-17 ది డార్క్‌నైట్, రాత్రి: 09-00 పాన్, 11-00 ఘోస్ట్ రైడర్ : స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్

**STAR MOVIES:** ఉదయం: 06-15 బ్యాటిల్ ఎర్త్, 07-39 టామ్ యుమ్ గూంగ్ 2, 09-45 ది ఇన్‌క్రెడిబుల్స్, **మధ్యాహ్నం:** 12-04 ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్, 01-57 మేజ్ రన్నర్: ది స్కార్చ్ ట్రయల్స్, **సాయంత్రం:**04-36 హోమ్ ఎలోన్ 3, 06-51 కుంగ్ ఫూ హస్టిల్, **రాత్రి:** 09-00 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 11-59 పెర్సి జాక్సన్& ది ఒలంపియన్స్: ది లైటింగ్ థీఫ్.

**WB:** ఉదయం: 06-00 మార్స్ అటాక్, 07-35 లెతల్ వెపన్, 09-21 గ్రోన్ అప్స్, 11-03 మ్యాడ్ మ్యాక్స్ 2 : ది రోడ్ వారియర్, **మధ్యాహ్నం:** 12-40 బి సమ్‌బడి, 02-16 ఎంటరేజ్, 03-52 రెడ్ 2, **సాయంత్రం:** 05-49 సీడన్ రెక్స్, **రాత్రి:** 07-00 అరౌండ్ ది వరల్డ్ ఇన్ 90 డేస్, 09-00 మిస్టర్ గో, 11-18 స్ట్రీట్ ఫైటర్: ఏసియన్స్ ఫిస్ట్.

**StarGOLD:** ఉదయం: 06-45 జిద్దీ, 09-50 సింగం రిటర్న్స్, **మధ్యాహ్నం:** 12-55 ది ఘాజీ అటాక్, 03-35 షోలే, **రాత్రి:** 08-00 ధ్రువ, 11-20 దబంగ్.

**అన్నదాతలో...**
రేపు ఉదయం 6.30 గం.లకు

1. మిరపనాట్ల సమయంలో మెలకువలు
2. జీవాల్లో మెరుగైన పునరుత్పత్తికి యాజమాన్యం
3. ఆయిల్ పామ్‌లో గెలకుళ్ళు నివారణ

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.

**రైతేరాజు**

**సైలేజి (పాతర గడ్డి):** పచ్చిమేతను చిన్న ముక్కలుగా నరికి గుంతలో పాతరేయటాన్ని సైలేజి అంటారు. దీన్ని పశువులకు ఎండుమేతతో కలిపి పాలు పితికిన తరువాత లేదా పిండడానికి నాలుగు గంటల ముందు మేపాలి. ముదురు గోధుమ లేదా నలుపురంగు కలిగి, పులుపు వాసన వచ్చే సైలేజిని వాడకూడదు.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

# పొద్దుతిరుగుడు సాగులో మెలకువలు



పొద్దుతిరుగుడు పంటను నీటివసతి ఉన్న చోట సంవత్సరం పొడవునా పండించవచ్చని మండల వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఖరీఫ్‌లో ఆగస్టు చివరి వరకు విత్తుకోవచ్చన్నారు. వేరుశనగ, నువ్వుల నూనె కన్న పొద్దుతిరుగుడు నూనె శ్రేష్ఠమైందన్నారు. వార్నిష్, సబ్బులు, కలప పరిశ్రమల్లో ఈ నూనెను అధికంగా వినియోగిస్తున్నారు. నూనె తీసిన పిండి పశువుల దాణాగా ఉపయోగించుకోవచ్చు. ఇసుక నేలలు, నల్లరేగడి, ఒండ్రు నేలలు అనుకూలంగా ఉంటాయి. నీరు నిల్వని తటస్థ భూములు దీని సాగుకు శ్రేష్ఠం.

**రకాలు:** మోర్డన్, ఎ.పి.యస్.హెచ్- 8, 11, బి.ఎస్.హెచ్- 1, కె.బి.ఎస్.హెచ్- 1, ఎంయస్ఎఫ్.హెచ్- 17 అనువైనవి. 85 నుంచి 100 రోజుల్లోపు పంట చేతికి వస్తుందన్నారు. మొక్కలు 120 నుంచి 150 సెం.మీ. ఎత్తు పెరుగుతాయి. 41 నుంచి 43 శాతం నూనె ఉంటుంది. చిరుధాన్యాలు, అపరాలు మొదలైన పంటలతో పంటమార్పిడి చేయవచ్చు. భూమిని నాలుగు, ఐదుసార్లు బాగా దున్ని మెత్తటి దుక్కి తయారు చేసుకోవాలి. ఎకరాకు 2 కిలోల విత్తనం సరిపోతుంది. విత్తనాలను 12 గంటల పాటు నీటిలో నానబెట్టి తదుపరి 12 గంటలపాటు ఆరబెట్టాలి. కిలో విత్తనానికి 2, 3 గ్రాముల థైరమ్ లేదా కాప్టాన్ కలిపి విత్తనశుద్ధి చేయాలి.

**విత్తే దూరం:** తేలిక నేలలు 45×20 సెం.మీ., మధ్యస్థ నేలలు 45×30 సెం.మీ., బరువు నేలల్లో 60×30సెం.మీ. ఎడం ఉండేలా చూసుకోవాలి.

**ఎరువులు :** హెక్టారుకు 6 టన్నుల పశువుల ఎరువు వేయాలి. వర్షాధారపు పంటకు 60 కిలోలు వేయాలి ఇందులో 30 కిలోలను అఖరి దుక్కిలో, 30 రోజుల తదుపరి మిగిలిన 30 కిలోలను వేయాలి. భాస్వరం 60 కిలోలు, 30 కిలోల పొటాష్ వేసుకోవాలి.

**నీటి యాజమాన్యం :** ఎర్ర నేలల్లో 8 నుంచి 10 రోజుల వ్యవధిలో, నల్లరేగడి భూముల్లో 15 రోజుల వ్యవధిలో నీటి తడులు అందించాలి. నీటి తడులను మొగ్గ తొడుగు దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టు దశలో అందించాలి.

**అంతరకృషి :** పంట విత్తిన 15 నుంచి 20 రోజులు మొదలుకొని రెండు దఫాలు దంతులు తోలుకోవాలి. ఫ్లూక్లోరలిన్, బసాలిన్ లేదా పెండిమిథాలిన్ కిలో చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి మొలకెత్తడానికి ముందు పిచికారి చేయాలి. విత్తిన 10 నుంచి 15 రోజులకు కుదురుకు ఒక మొక్కను ఉంచి పైరును పలుచన చేయాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్, కామారెడ్డి జిల్లా

# వర్షాకాలం పశువుల్లో వచ్చే వ్యాధులు



వర్షాకాలంలో పశువులకు వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. వాటిని త్వరితగతిన గుర్తించగలితే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని మండల పశువైద్యులు సత్యనారాయణ తెలిపారు. వర్షాలకు లేత పచ్చిగడ్డి విరివిగా లభించడంతో పారుడు వ్యాధి వస్తుంది. దీన్ని గుర్తించగానే సాధారణ మందులు ఇస్తే తగ్గిపోతుంది. వర్షాల ప్రారంభంలో పశువులకు ఎక్కువగా గొంతువాపు, జబ్బవాపు వ్యాధులు వస్తుంటాయి.

## గాలికుంటు వ్యాధి

ప్రస్తుత వాతావరణానికి గాలికుంటు వ్యాధి సోకే ప్రమాదం ఉంది. ఈ వ్యాధి సోకిన పశువుల్లో జ్వరం 104 నుంచి 106 డిగ్రీలు ఉంటుంది. నోటి నుంచి స్రావాలు వస్తాయి. కాలిగిట్టలు, నోటిలో పుండ్లు వస్తాయి. దీంతో పశువు సరిగా నడవలేదు. మేత మేయలేదు. వ్యాధి సోకిన పశువును ఇతర పశువుల నుంచి వేరుచేసి ఉంచి టీకాలు వేయించాలి. పశువైద్యాధికారులు ఈ టీకాలను సెప్టెంబర్ నెలలో ఉచితంగా వేస్తారు.

## న్యుమోనియా

పశువులు, గొర్రెలు, మేకలు అధిక తేమ ఉన్న వాతావారణంలో ఎక్కువ సమయం ఉండటం వల్ల జీవాలు న్యుమోనియా వ్యాధి బారిన పడుతుంటాయి. ఈ వ్యాధి సోకిన పశువులు, గొర్రెలు, మేకలు ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడతాయి. న్యుమోనియా నివారణకు పశువులను, జీవాలను పొడి వాతావరణంలో ఉండేలా చూడాలి. తేమ, చలిగాలులు తగలకుండా చర్యలు చేపడితే పశువులు సాధారణ స్థితికి వస్తాయి.

● ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఖాళీలు : **1,994**

● డీఎడ్ చేసిన అభ్యర్థులు : **14,642**

● బీఎడ్ పూర్తి చేసిన అభ్యర్థులు : **15,941**

# ఏ నిర్ణయం తీసుకుంటారో?

**ఉపాధ్యాయ నియామక ప్రక్రియ.. ప్రకటనపై అందరి ఆసక్తి నెలకొంది.. ఉపాధ్యాయ అర్హత పరీక్ష పూర్తయిన వెంటనే డీఎస్సీ ప్రకటన ఉంటుందని చెప్పిన ప్రభుత్వం దీనిపై కసరత్తు చేస్తోంది. . అయితే రోజుకు ఒక నిర్ణయం దీనిపై వస్తుండడంతో అభ్యర్థుల తోపాటు విద్యాశాఖ వర్గాలు సైతం ఆందోళన చెందుతున్న పరిస్థితి.. చివరికి ఏ నిర్ణయం వస్తుందా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.. ఇప్పటి వరకు కొత్త జిల్లాలవారీగా ఖాళీలు గుర్తించాలని చెప్పిన ప్రభుత్వం తాజాగా పాత జిల్లాల వారీగా నియామక ప్రక్రియ చేపట్టాలని భావిస్తోంది.. అయితే విద్యాశాఖ అధికారులకు మాత్రం ఇంకా ఎలాంటి ఆదేశాలు రాలేదు.. ఫలితంగా వారు కొత్త జిల్లాలతోపాటు పాత జిల్లాల వారీగా ఖాళీలను గుర్తించే ప్రక్రియ చేస్తున్నారు... ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న పరిస్థితులపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం...**

● డీఎస్సీ ప్రకటన కోసం నిరుద్యోగుల ఎదురుచూపులు
● నిర్ణయాలు మారుతుండడంతో అందరిలో ఆందోళన
● నివేదికలు తయారు చేసే పనిలో విద్యాశాఖ నిమగ్నం



న్యూస్‌టుడే, వీరన్నపేట (మహబూబ్‌నగర్)

ఉపాధ్యాయ అర్హత పరీక్ష పూర్తయిన వెంటనే డీఎస్సీ ప్రకటన ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. ఈ నేపథ్యంలో ప్రకటన కోసం అభ్యర్థులు అందరూ కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్న పరిస్థితి ఉంది. అయితే ప్రభుత్వం నుంచి రోజుకు ఒక నిర్ణయం వస్తుండడంతో కొంత గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారు. మొదట పాత జిల్లాలవారీగా ఖాళీలు తీసుకున్నారు.. తరవాత కొత్త జిల్లాల వారీగా నియామకాలు అన్నారు.. మళ్లీ న్యాయపరమైన సమస్యలు వస్తాయని పాత జిల్లాలు అంటున్నారు. ఇలా స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఎలాంటి నిర్ణయం వస్తుందా? అని ఆదుర్దాగా ఎదురు చూస్తున్నారు. పాత జిల్లాలవారీగా నియామకాలు చేస్తామని తాజాగా ఓ నిర్ణయానికి వచ్చిన ప్రభుత్వం విద్యాశాఖకు మాత్రం అలాంటి ఆదేశాలు ఇవ్వలేదు. ఒకవేళ పాత జిల్లాల వారీగా చేస్తే ప్రస్తుతం ఉన్న ఖాళీలతో సహా భర్తీ చేస్తారా? గత ఏడాది అక్టోబరు వరకు ఉన్న ఖాళీల వరకు భర్తీ చేస్తారా? అనే విషయంపై సైతం స్పష్టత లేని పరిస్థితి ఉంది. మొత్తంగా మరికొన్ని రోజులు వెళితే కాని డీఎస్సీపై ఓ స్పష్టత వచ్చే అవకాశం కనిపించడం లేదు.

**నివేదికల తయారీలో.. :** రాష్ట్ర విద్యాశాఖ అధికారులు జిల్లాల విభజన సమయంలో ఉన్నంత వరకు ఖాళీలతో డీఎస్సీ నిర్వహించాలని అనుకున్నారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పరిశీలిస్తే 1,994 ఖాళీలు గుర్తించారు. అయితే ఈ నివేదికలను సైతం అధికారులు కొత్త జిల్లాలవారీగా తీసుకోవడంతో పాటు పాత జిల్లావారీగా కూడా తీసుకున్నారు. తాజాగా మరో ఆదేశాలు ఇచ్చారు. ఆగస్టు, 2018లోపు అయ్యే ఖాళీల వివరాలు ఇవ్వాలని కోరారు. తాజా ఖాళీల గుర్తింపు ప్రక్రియ సైతం పాత, కొత్త జిల్లాల వారీగా అధికారులు చేస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో దీనికి సంబంధించిన నివేదిక ప్రభుత్వానికి వెళ్తుంది. మొత్తంగా ప్రభుత్వం ఏ విధానంలో నియామక ప్రక్రియ చేస్తుందనే విషయంపై అందరిలో ఆదుర్దా నెలకొంది.

### నిర్ణయం తీసుకోవాల్సి ఉంది..

డీఎస్సీ ఏ విధంగా నిర్వహిస్తారనే విషయంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. మొదట పాత జిల్లాలవారీగా సమాచారం అడిగితే పంపించాం. తరవాత కొత్త జిల్లాలవారీగా ఇవ్వాలని కోరగా వాటిని పంపించాం. ప్రభుత్వం ఏ ప్రాతిపదికన తీసుకోవాలనే విషయంపై నిర్ణయం తీసుకుంటే దానికి అనుగుణంగా ముందుకు వెళ్తాం. ఆగస్టు 2018 నాటికి అయ్యే ఖాళీల వివరాలను సేకరిస్తున్నాం. త్వరలోనే ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తాం.

**- సోమిరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి**

### కొత్త జిల్లాలవారీగా చేస్తే ఇవీ సమస్యలు

● కొత్త జిల్లాలవారీగా నియామక ప్రక్రియలో ప్రధానంగా స్థానికత సమస్య తలెత్తుంది. ఉమ్మడి జిల్లాగా ఉన్న సమయంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంతోపాటు నియోజకవర్గ కేంద్రాల్లో మంచి పేరు ఉన్న విద్యా సంస్థల్లో విద్యార్థులు చదువు సాగించారు. గద్వాలకు చెందిన వారు మహబూబ్‌నగర్ వనపర్తి.. మహబూబ్‌నగర్‌కు చెందినవారు అలంపూర్ వంటి ప్రాంతాల్లోనూ చదివారు. వారు ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు ఎక్కడ చదివితే అక్కడ స్థానికులు అవుతారు. ఈ నేపథ్యంలో జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన వారు వనపర్తిలో.. మహబూబ్‌నగర్‌కు చెందిన వారు జోగులాంబగద్వాల జిల్లాలో స్థానికులు అయ్యే అవకాశం ఉంది. ఇది కొంత గందరగోళానికి తెరలేపే అవకాశం ఉంది.

● జిల్లాల విభజన తరవాత ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ చేపట్టలేదు. ఇప్పటికే స్థానికత ఆధారంగా బదిలీలు చేయాలని పలువురు ఉపాధ్యాయులు డిమాండ్లు వినిపిస్తున్నారు. ప్రస్తుతం డీఎస్సీ ద్వారా నియామకాలు చేస్తే స్థానికత ఆధారంగా అందరు ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు పూర్తి స్థాయిలో పంపించేందుకు అసలు అవకాశం ఉండదు.

● జిల్లాల వారీగా ఉపాధ్యాయుల బదిలీలతోపాటు పదోన్నతులు నిర్వహించడం కారణంగా స్పష్టంగా ఖాళీల సంఖ్య తెలిసి వస్తుంది. అప్పుడు నియామక ప్రక్రియ చేస్తే ఎలాంటి సమస్య వచ్చే అవకాశం లేదు. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో పాత జిల్లా ప్రాతిపదికన నియామక ప్రక్రియ చేస్తే ఈ సమస్యలు వచ్చే అవకాశం అసలు ఉండదు.

## ప్రతిభావంతులకు రాష్ట్రస్థాయి అవకాశం

**మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే :** విద్యార్థులు క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి జిల్లా జట్లకు ఎంపికై జోన్ స్థాయిలో రాణించాలని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.హన్మంతుగౌడ్ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని గెలాక్సీ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ చదరంగం, టేబుల్‌టెన్నీస్ జిల్లా జట్ల ఎంపికలను ప్రారంభించి మాట్లాడారు. ప్రతిభ కనబరిస్తే తప్పకుండా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. సెప్టెంబరులో రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు వివరించారు. అండర్-14, 17 బాలబాలికల విభాగంలో 5 మంది చొప్పున జోనల్స్ చదరంగం పోటీలకు ఎంపిక చేస్తామని, అలాగే టీటీలో సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో ఎంపికలు చేపడుతున్నట్లు చెప్పారు. జిల్లా నలుమూలల నుంచి 145 మంది బాల,బాలికలు చదరంగం, టేబుల్ టెన్నీస్ ఎంపికలకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సహాయ కార్యదర్శి వేణుగోపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు జగన్‌మోహన్‌గౌడ్, రామేశ్వరయ్య, పరశురాం, నిరంజన్‌రావు, బాల్‌రాజ్, అనంతసేన్, సోహెల్, ఆరిఫ్, నాగమణి, జ్యోతి, పాఠశాల ప్రిన్సిపల్ భానుప్రకాశ్ పాల్గొన్నారు.



చదరంగం జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులతో హన్మంతుగౌడ్

## మన భూములు ముంచి.. నల్గొండకు నీరా!

### ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఐక్య పోరాటాలు ● ఐకాస జిల్లా ఛైర్మన్ రాజేందర్‌రెడ్డి

**వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే :** పాలమూరు రైతులకు చెందిన భూములను ముంచి నల్గొండ జిల్లాకు నీరు ఇచ్చేందుకు తెరాస ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలంగాణ రాజకీయ ఐకాస ఛైర్మన్ రాజేందర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం టీఎన్జీవో భవనంలో నీళ్లు, నిర్వాసితుల సమస్యలపై పార్టీలు, ప్రజా సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిండి పేరిట నల్గొండ జిల్లాకు నీరు తరలించే ప్రయత్నాన్ని అందరూ ఏకతతో అడ్డుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. శ్రీశైలం కంటే నాగార్జునసాగర్‌లో నీరు అధికంగా ఉంటుందని, అవసరమైతే అక్కడి నుంచి నల్గొండకు నీరు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లాకు సాగునీటి విషయంలో జరుగుతున్న అన్యాయం.. భూములు కోల్పోతున్న రైతులకు అందుతున్న పరిహారం విషయంలో వివక్షపై రైతులు, ప్రజల్లో విస్తృతంగా అవగాహన నిర్వహిస్తామని చెప్పారు. డిండి ద్వారా నల్గొండ జిల్లాకు నీరు ఇవ్వవద్దని తెరాస మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ ఇచ్చారని అన్నారు. ప్రస్తుతం దీనిపై చర్చలు జరుగుతున్న సమయంలో వారే నల్గొండకు నీరు ఇవ్వాలని మాట్లాడడం సరికాదని చెప్పారు. చివరి దశలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు హక్కుగా రావాల్సిన నీటిని అందించాలని అన్నారు. నిర్వాసితులకు భూమికి భూమి, ఇల్లు, ఇంటికి ఒక ఉద్యోగం ఇవ్వాలని కోరారు. కృష్ణా నది నీటిలో మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు న్యాయంగా రావాల్సిన నీటికి సంబంధించి చట్టబద్ధత తీసుకు రావాలని అన్నారు. డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ.. జిల్లాకు సాగునీటి విషయంలో అన్యాయం చేసేందుకు తెరాస ప్రభుత్వం యత్నిస్తోందని చెప్పారు. దీనిపై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామని, ఐకాస నిర్వహించే కార్యక్రమాలకు పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తామని అన్నారు. ప్రతిపక్షాలు సలహాలు, సూచనలు ఇచ్చినా ప్రభుత్వం తీసుకునేందుకు సిద్ధంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు సైతం దీనిపై స్పందించడం లేదని అన్నారు. సమావేశంలో సీపీఎం నాయకులు రాములు, టీసీపీఎం నాయకులు ఖలీల్, ఆమ్‌ఆద్మీపార్టీ కన్వీనర్ బాబుల్‌రెడ్డి, ముస్లిం రిజర్వేషన్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ హనీఫ్‌అహ్మద్, ఐకాస నాయకులు నర్సింహ, వెంకటస్వామి, ప్రభాకర్ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

## వెట్టిచాకిరీ నుంచి విముక్తులమవుదాం

**మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్) :** ఏళ్ల నాటి నుంచి చాలీచాలని వేతనాలను చెల్లిస్తూ వెట్టిచాకిరీ చేయించుకుంటున్న తపాలాశాఖ ఉన్నతాధికారులు స్పందించే వరకు గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెను విరమించేది లేదని జీడీఎస్ సంఘం నాయకుడు వెంకటేశ్ పిలుపునిచ్చారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మహబూబ్‌నగర్‌లోని ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జీడీఎస్‌లకు చెల్లిస్తున్న వేతనంతో కనీసం కుటుంబఖర్చులు కూడా తీరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న తమ ఆందోళనపై ఉన్నతాధికారుల ఉదాసీన వైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు. మూడుగంటల పని వేతనాన్ని చెల్లిస్తూ 8 నుంచి 12 గంటల పనిభారాన్ని మోపుతున్నారని వాపోయారు. గ్రామీణ తపాలా ఉద్యోగులను కేంద్రప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. అలాగే మెట్టుగడ్డలోని తపాలా కార్యాలయం ఎదుట వంటావార్పుతో నిరసన వ్యక్తం చేశారు. ఆయా కార్యక్రమాల్లో సంఘం నాయకులు ఎన్.అంజన్న, వేణుగోపాలచారి, వెంకట్‌రెడ్డి, బాలస్వామి, మొగులయ్య, పాష, రాజెందర్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, చంద్రయ్య పాల్గొన్నారు.



సమ్మెలో గ్రామీణ తపాలా ఉద్యోగులు

## 25 నుంచి మెదక్‌తో క్రికెట్ లీగ్ మ్యాచ్

**మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే :** హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) రెండు రోజుల క్రికెట్ లీగ్ టోర్నీలో భాగంగా నాలుగో మ్యాచ్‌లో మహబూబ్‌నగర్ జిల్లా జట్టు మెదక్‌తో ఈ నెల 25, 26 తేదీల్లో తలపడనుందని ఎండీసీఏ ప్రధాన కార్యదర్శి ఎం.రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి సమీపంలోని ఎండీసీఏ మైదానంలో ఈ నాలుగో మ్యాచ్ ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు జరిగిన మూడు మ్యాచ్‌లలో జిల్లా జట్టు రెండింట నెగ్గి ఒక మ్యాచ్ డ్రాతో గ్రూప్‌లో పై స్థానంలో నిలిచింది.

## 22న టెన్నీకాయిట్ జట్ల ఎంపికలు

**మహబూబ్‌నగర్ క్రీడలు, న్యూస్‌టుడే :** పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) జోనల్ స్థాయిలో పాల్గొనే జిల్లా అండర్-14, 17 టెన్నీకాయిట్ జట్ల ఎంపికలను ఈ నెల 22న జిల్లా పరిషత్తు మైదానంలో చేపడుతున్నట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎం.హన్మంతుగౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఇదే రోజు ఉమ్మడి జిల్లా జోన్ త్రోబాల్, నెట్‌బాల్ అండర్-14, 17 జట్లను సైతం ఎంపిక జడ్పీ మైదానంలో చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ బోనఫైడ్‌తో ఎంపికలకు హాజరు కావాలని సూచించారు.

# జిల్లాలో అంధత్వం జాడే లేకుండా కృషి చేద్దాం

## జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ



అంధత్వ నివారణ కార్యక్రమ గోడపత్రిన విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ

**గద్వాల కలెక్టరేట్, న్యూస్‌టుడే :** దేశంలో అంధత్వ నివారణలో భాగంగా ఉమ్మడి పాలమూరు జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గద్వాల జిల్లాలోనూ అంధత్వం జాడేలేకుండా చేసేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ పిలుపు నిచ్చారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అంధత్వ నివారణ కార్యచరణ సమావేశంలో కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో అంధత్వాన్ని నివారించాలనే లక్ష్యంతో 2015 నుంచి ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమాన్ని సక్ష్యం అనే స్వచ్ఛంద సంస్థ నిర్వహించే బాధ్యతలను తీసుకుందన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో మొదటిగా ఉమ్మడి పాలమూరు జిల్లాను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ, వడ్డేపల్లి, రాజోలి, అలంపూర్ మండలాలలోని 30 గ్రామాలను మొదటి దశలో ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ గ్రామాలలో సెప్టెంబర్ 10 నుంచి 15 వ తేది వరకు సర్వే నిర్వహించి కంటి సమస్యలు ఉన్న వారిని గుర్తించి, నివేదికలను స్వచ్ఛంద సంస్థకు అందజేయాల్సింటుందని ఆయన చెప్పారు. అంధత్వం ఉన్న వారిని గుర్తించే బాధ్యతను ప్రచారక్‌లు, యువకులు, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశ వర్కర్లు, సంబంధిత ప్రాంత ఆర్ఎంపీ డాక్టర్లు, పాఠశాలల ఉపాధ్యాయులు ఒక బృందంగా ఏర్పడి చేపట్టాలన్నారు. కంటి సమస్య ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా చికిత్సలు అందించడం జరుగుతుంది. కార్యక్రమంలో సక్ష్యం స్వచ్ఛంద సంస్థ జెడి మోతీలాల్, డాక్టర్ సంతోష్, వైద్యాధికారి మల్లికార్జునప్ప, జిల్లా విద్యాధికారి వేణుగోపాల్, ఐసీడీఎస్ పీడీ అరుణ, సక్ష్యం స్వచ్ఛంద సంస్థ అధికారులు కరుణాకర్, శర్మ, ఎంపీడీవోలు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### సంపూర్ణ అక్షరాస్యతతోనే అభివృద్ధి

**విఠలాపురం (మల్దకల్) :** మండలంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించినప్పుడే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యపడుతుందని కలెక్టర్ రజత్‌కుమార్‌సైనీ పేర్కొన్నారు. మండలంలోని విఠలాపురంలో శనివారం ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామంలో ఫోటో గ్రాఫర్‌లు నిర్వహించిన వివిధ కార్యక్రమాలకు ఆయన ఎస్పీ విజయ్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఛాయ చిత్రాలను వారు పరిశీలించారు. గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ శేఖర్ సమకూర్చిన వివిధ పుస్తకాలను వారి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మండలంలో విద్యాభివృద్ధికి పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యాభివృద్ధికి గ్రామంలోని యువత నడుం బిగించాలని చెప్పారు.

### పిల్లలతో పనులు చేయిస్తే కఠిన చర్యలు : ఎస్పీ

ఎస్పీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల సీడ్ పత్తి పనులు ఊపందుకున్నాయని,. ఇందులో భాగంగానే పిల్లల తల్లి తండ్రులు బడి మాన్పించి సీడ్ పనులు చేయిస్తున్నట్లు దృష్టికి వచ్చిందన్నారు. పిల్లలతో పనులు చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సవారమ్మ, డీపీవో కృష్ణ, తహశీల్దార్ వీరభద్రప్ప, సర్పంచి నాగమ్మ, హెచ్ఎం ఓబులేష్, వీఆర్వో రాజారెడ్డి పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం



సీతారాములకు హారతి ఇస్తున్న పూజారి

**బీచుపల్లి(ఇటిక్యాల), న్యూస్‌టుడే :** పవిత్ర పుణ్యక్షేత్రమైన బీచుపల్లిలోని కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణం కమనీయంగా జరిగింది. స్వామి వారి జన్మ నక్షత్రమైన పునర్వసును పురస్కరించుకొని శనివారం కోదండరామాలయంలో ఆలయ అర్చకులు నర్సింహమూర్తి వేద మంత్రోత్సరణల మధ్య ,భాజ భజంత్రీలు, భక్తుల కోలాహలం మధ్య స్వామి వారి కల్యాణంను వైభవంగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో పాలుపంచుకునేందుకు భక్తులు జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో పాటు శ్రావణ మాసం చివరి శనివారం కావడంతో పాటు స్వామి వారి కల్యాణం కలిసి రావడంతో భక్తులు అధిక సంఖ్యలో బీచుపల్లికి తరలి వచ్చారు. బీచుపల్లి భక్తులతో సందడి నెలకొంది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది బీచుపల్లి, భక్తులు పాల్గొన్నారు.

## జిల్లాలో మోస్తరు వర్షం

**గద్వాల కలెక్టరేట్, న్యూస్‌టుడే :** తెలంగాణ రాష్ట్రంపై అల్పపీడన ద్రోణితో జిల్లా అంతటా శనివారం తెల్లవారు జామునుంచి సాయంత్రం వరకు మోస్తారు వర్షం కురిసింది. ఈ వర్షంతో మెట్టపంటలకు ఊరటకల్గింది. జిల్లాలో ఇటిక్యాల మండలంలో ఎక్కువగా, అతి తక్కువగా కాలూర్ తిమ్మన్‌దొడ్డి మండలంలో వర్షపాతం నమోదైంది. కాలూరు తిమ్మన్‌దొడ్డి మండలంలో 3.0 మీ.మీ, ధరూరులో 1.67 మీ.మీ, గద్వాలలో 8.4 మీ.మీ, ఇటిక్యాలలో 11.65 మీ.మీ, మల్దకల్‌లో 2.33 మీ.మీ, గట్టులో 1.1 మీ.మీ, అయిజలో 8.2 మీ.మీ, రాజోలిలో 6.5 మీ.మీ, వడ్డేపల్లిలో 2.7 మీ.మీ, మానోపాడులో 1.75 మీ.మీ, ఉండవెల్లిలో 4.0 మీ.మీ, అలంపూర్ మండలంలో 5.35 మీ.మీటర్ల వర్షం నమోదైనట్లు రెమెన్యూ అధికారులు వివరించారు.

# 21న కవి సమ్మేళనం



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి

**గాంధీచౌక్(గద్వాల), న్యూస్‌టుడే :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఈ నెల 21న కవిసమ్మెళనం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి తెలిపారు. శనివారం రామిరెడ్డి స్మారక గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ విజయ్‌కుమార్ హాజరవుతారన్నారు. కవిత ఒక పేజి మించరాదని, మూడు నిమిషాలు మాత్రమే ఉంటుందని, రెండు జిరాక్స్ కాపీలతో కవులు హాజరు కావాలన్నారు. మిగతా వివరాలకు 9440660285 నంబర్‌కు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో హనీఫ్, విశాల్, రాములు, రాజుయాదవ్, భాస్కర్, రామకృష్ణ పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి : డీఆర్వో



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో వేణుగోపాల్

**గద్వాల న్యూటౌన్, న్యూస్‌టుడే :** గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా ఉత్సవ కమిటీ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని డీఆర్వో వేణుగోపాల్ అన్నారు. శనివారం ఉదయం ఆర్డీఓ కార్యాలయంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన శాంతి సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్వాహకులు ఈ నెల 22వ తేదిలోగా సంబంధిత పోలీస్‌స్టేషన్లలో మండపం కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. విద్యుత్‌శాఖ అధికారులు ఎప్పటికప్పుడు మండపాలను పర్యవేక్షించాలన్నారు. పుర అధికారులు గణేష్ నిమజ్జనాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను చూసుకోవాలని ఆదేశించారు. గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అధికారులు, పోలీసులు చూడాలన్నారు. నిమజ్జన ప్రదేశాలలో ప్రమాదాలకు తావివ్వకుండా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారులకు సూచించారు. నిమజ్జనం రోజు మద్యం దుకాణాలు మూసివేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. డీఎస్పీ బాలకోటి మాట్లాడుతూ వీధిలైట్లు, వైర్లకు తగలకుండా వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రతి మండపానికి నిర్వాహకులు రిజిస్ట్రేషన్ తప్పక చేయించుకోవాలని, రిజిస్ట్రేషన్ దరఖాస్తులు పోలీస్‌స్టేషన్లలో లభిస్తాయన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ స్వర్ణలత, గద్వాల ఇంఛార్జి సీఐ సురేష్, ఎస్ఐలు శ్రీనివాస్, వెంకటేష్, అంజద్‌అలీ, జగదీశ్వర్, వైస్ ఛైర్మన్ శంకర్, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు కిషన్‌రావు, భీంసేన్‌రావు, మురళి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారుల తనిఖీ

- రూ.50.99 లక్షల మందుల విక్రయాల నిలిపివేతకు ఆదేశం
- రూ. 55వేల విలువ చేసే సరకులు జప్తు



క్రిమిసంహారక దుకాణంలో తనిఖీ చేస్తున్న వ్యవసాయ ఏడీఏ ఖాద్రి

**అయిజ, న్యూస్‌టుడే :** అయిజ నగరపంచాయతీ పరిధిలో శనివారం వ్యవసాయ ఏడీఏ ఖాద్రి, వ్యవసాయ అధికారి శంకర్‌లాల్ అయిజలో ఎరువులు, క్రిమిసంహారక మందుల దుకాణాలను తనిఖీ చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నాలుగు దుకాణాల్లో మందులు, దస్త్రాలను పరిశీలించారు. ఏఏ మందులకు అనుమతి ఉన్నాయి. ఎన్నింటికి అనుమతి లేవని ఆరా తీశారు. ఈ సందర్భంగా రూ.50.99 లక్షల విలువ చేసే మందుల విక్రయాలను నిలిపేయాలని ఆదేశించారు. రూ.55వేల విలువ చేసే మందులను సీజ్ చేసినట్టు వ్యవసాయ అధికారి శంకర్‌లాల్ పేర్కొన్నారు.